నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది( న్యస్తాక్షరి)

మంచి (మ)నసునున్న మహిలోన మనుజులు
మ(ధు)ర భాషణమున మసలుచుండు
మంచితనము (మ)రచి మర్యాద విడనాడ
(ధు)ష్కరణము జేసి దుష్టుడగును

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 37 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 14-06-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00




# సింగపూర్ పర్యటనకు సీఎం చంద్రబాబు..

- అమరావతి అభివృద్ధి.. రాష్ట్ర పెట్టుబడుల కోసం చంద్రబాబు కీలక భేటీలు..
- సింగపూర్ వేదికగా ఏపీకి భారీ పెట్టుబడుల ఆకర్షణకు సీఎం ప్రయత్నం.

**అమరావతి**

రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడం, అమరావతి నిర్మాణ ప్రాజెక్టులకు ఊతం కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ పర్యటనలో సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులతో సీఎం బృందం కీలక సమావేశాలు నిర్వహించనుంది. 14వ తేదీ ఉదయం 11.35 గంటలకు బెంగళూరు నుంచి సీఎం సింగపూర్ బయలుదేరి వెళ్లనున్నారు. పర్యటన ప్రారంభమైన తర్వాత జూన్ 15న సింగపూర్లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో మొదటి సమావేశం నిర్వహిస్తారు. తొలిరోజు స్టార్టప్‌లు, వెంచర్

-మిగతా 2 లో

## హైదరాబాద్‌లో భారీ వర్షాలపై

# హై అలర్ట్

**కోర్ అర్బన్ రీజియన్‌లో అప్రమత్తమైన ప్రభుత్వ యంత్రాంగం**

- భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తత
- అన్ని శాఖల మధ్య సమన్వయంతో చర్యలు
- ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణ
- సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక బృందాల మోహరింపు
- ట్రాఫిక్, విద్యుత్ తాగునీటి సేవలపై ప్రత్యేక దృష్టి
- సమస్యాత్మక ప్రాంతాలకు టీమ్‌లను ముందుగా పంపండి
- భారీ వర్షాల నేపథ్యంలో అధికారులకు సీఎం ఆదేశాలు



హైదరాబాద్‌లో భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించింది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు యంత్రాంగాన్ని 24 గంటలు అప్రమత్తంగా ఉంచాలని సూచించారు.

2



# అస్సాంలో ఐఎఫ్ విమానం కూలి ఐదుగురు సైనికులు మృతి

- జోర్హాట్ సమీపంలో ల్యాండ్ అవుతుండగా ప్రమాదం
- ప్రాణాలతో బయటపడిన కో-పైలట్.. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు
- ప్రమాద కారణాలపై విచారణకు కోర్ట్ ఆఫ్ ఇంక్వైరీ ఆదేశం
- వీర జవాన్ల మృతిపై ప్రగాఢ సానుభూతి తెలిపిన భారత వాయుసేన

2



# 16 ఏండ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్!

- యూకే ప్రభుత్వం నిర్ణయం!
- సెక్సువల్ ఏఐ చాట్‌బాట్ల వినియోగంపై 18 ఏండ్ల లోపు వారికి నిషేధం
- సోమవారం అధికారికంగా నిబంధనలు ప్రకటించనున్న ప్రధాని
- సర్వేలో నిషేధానికి మద్దతుగా 90 శాతం మంది తల్లిదండ్రుల మొగ్గు

2

## భారత ఆర్మీ నూతన

# చీఫ్‌గా ధీరజ్ సేత్..

- ఈ నెల 30న నూతన సైన్యాధిపతి బాధ్యతల స్వీకారం
- 2028 ఆగస్టు 31 వరకు కొనసాగనున్న పదవీకాలం
- నాలుగు దశాబ్దాల సుదీర్ఘ సైనిక సేవా అనుభవం
- తిరుగుబాటు నిరోధక దళ కమాండర్‌గా విశేష సేవలు

**న్యూఢిల్లీ**

భారత సైన్యం లో అత్యున్నత పదవి అయిన ఆర్మీ చీఫ్ గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ నియమితులయ్యారు. ప్రస్తుత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో 2026 జూన్ 30 నుంచి ధీరజ్ సేథ్ భారత సైన్యాధిపతిగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం శనివారం అధికారికంగా ప్రకటించింది. రాష్ట్రపతి ఆమోదంతో ఈ నియామకం జరిగినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆయన పదవీకాలం ఆగస్టు 31 2028 వరకు కొనసాగనుంది.ప్రస్తుతం ఆర్మీ వైస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేస్తున్న ధీరజ్ సేథ్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ సైనిక సేవా అనుభవం ఉంది. ఖడక్‌వాస్లాలోని జాతీయ రక్షణ అకాడమీ పూర్వ విద్యార్థి అయిన ఆయన

-మిగతా 2 లో



# పాస్ పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీస్ భేష్

- 19న ఢిల్లీలో జైశంకర్ చేతుల మీదుగా అవార్డు




2



# గడువుకు ముందే పంజాబ్ ఎన్నికలు

- పార్టీ కార్యాకర్తలు ప్రచారంలోకి దిగండి
- నవంబర్‌లోనే ఎన్నికలు జరిగే ఛాన్స్
- ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సంకేతాలు

**చండీగఢ్,**

పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు గడువు కంటే ముందుగానే జరిగే అవకాశం ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంకేతాలిచ్చారు. 2027 ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉండగా, 2026 నవంబర్‌లోనే ఎన్నికలు జరగవచ్చని అన్నారు. 'ఆప్' ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్ కొనసాగుతారని ప్రకటించారు. బటిండాలో శనివారంనాడు జరిగిన రోడ్‌షోలో కేజ్రీవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు తక్షణం ఎన్నికల

-మిగతా 2 లో



# కాంగ్రెస్ సినిమా ఫస్ట్ ఆఫ్ ఫెయిల్

- సెకండ్ ఆఫ్‌పై ఆశ లేదు
- సీఎం రేవంత్‌రెడ్డికిడైలాగ్‌లు ఎక్కువ.. పని తక్కువ
- మళ్లీ కేసీఆర్ నాయకత్వవే రాష్ట్రానికి అవసరం
- సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార సినిమా ఫస్ట్ అఫ్ పూర్తిగా ఫెయిల్ అయింది.. సెకండ్ ఆఫ్ పై ప్రజలకు ఆశ లేదు.. మళ్లీ రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వమే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారక రామారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో, వేములవాడ పట్టణంలో శనివారం నియోజకవర్గస్థాయి డిజిటల్ సభ్యత్వ నమోదు కార్య క్రమాలకు కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన


-మిగతా 2 లో

# బీజేపీ తీరు అప్రజాస్వామికం

**కేంద్రం ఒత్తిడి వల్లే మీనాక్షి నామినేషన్ తిరస్కరణ**

- అప్పుడు ఓటు చోరీ.. ఇప్పుడు సీటు చోరీ బీజేపీకే సాధ్యం
- షబ్బీర్ అలీ వ్యాఖ్యలపై షోకాజ్ నోటీసు ఇచ్చాం
- ఫోర్త్ సిటీని అడ్డుకుంటామనడం బీఆర్ఎస్ మూర్ఖత్వం
- వచ్చే ఎన్నికల్లో ఆ ఎనిమిది మంది బీజేపీ ఎంపీలూ ఓడిపోతారు
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్





**హైదరాబాద్ జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు అప్రజాస్వామికమని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మీడియా చిట్‌చాట్‌లో బీజేపీ తీరుపై విమర్శలు గుప్పించారు. రాజ్యసభలో బలం పెంచుకోవాలనే కుట్రతో మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారని ఆరోపించారు. ప్రయివేట్ వ్యక్తులు వేసిన కేసులో కోర్టు సాధారణ నోటీసులు మాత్రమే ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కేసులో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదనీ, కేవలం రాజకీయ ఒత్తిడి వల్లనే రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) నామినేషన్ తిరస్కరించారని అన్నారు. తాము కాంగ్రెస్ పార్టీ పక్షా?ల ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తే కనీస స్పందనలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కొంత మంది బీజేపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.

-మిగతా 2 లో

# ఏపీకి కేంద్రం భారీ గ్రాంట్



2

- గ్రామీణాభివృద్ధికి రూ.16,627 కోట్లు
- 16వ ఆర్థిక సంఘం సిఫారసులతో రాష్ట్రానికి భారీ కేటాయింపులు
- గతం కంటే రూ.3,827 కోట్లు అధికంగా మంజూరు
- తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలకే ప్రాధాన్యం
- గ్రామ పంచాయతీలకు 70 శాతం నిధుల కేటాయింపు
- నిధుల విడుదలకు ఎన్నికలు, ఆన్‌లైన్ నిబంధనలు తప్పనిసరి

# సింగపూర్ పర్యటనకు సీఎం చంద్రబాబు..

(మొదటి పేజీ తరువాయి)

క్యాపిటలిస్టులతో జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొంటారు. అనంతరం యూఎన్ హబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాల్డియా రాస్ బాచ్‌తో విందు సమావేశంలో పాల్గొంటారు. సింగపూర్ సీనియర్ మంత్రి లో యెన్ లింగ్‌తో పాటు పలువురు ప్రముఖులతో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా గూగుల్ క్లౌడ్ ఏపీఏపీ అధ్యక్షుడు కరణ్ భజ్వా జీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ అడ్వైజర్ లీమ్ సియాంగ్ గోన్, వైస్‌హెచ్ లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రాబర్ట్ యాప్, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ అధ్యక్షుడు ప్రొఫెసర్ టాన్ యెంగ్ చైలతో సీఎం చర్చలు జరపనున్నారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్, విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్, హోం మంత్రి కె షణ్ముగం, మానవ వనరుల శాఖ మంత్రి టాన్ సీ లెంగ్‌తో కూడా సమావేశమై ద్విపాక్షిక సంబంధాలు, పెట్టుబడుల అవకాశాలపై చర్చించనున్నారు. అలాగే సీఎం ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందంతో సమావేశం నిర్వహించనున్నారు. రెండో రోజు జూన్ 16న కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని సీబీఎన్ఎస్ 361 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం ఏపీఏపీ సెమికండక్టర్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. అమరావతి ప్రణాళికలకు సంబంధించి సూర్యానా జూరాంగ్ సంస్థతో సమావేశం నిర్వహించనున్నారు. తర్వాత సింగపూర్ ఉప ప్రధాని, వాణిజ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్ బృందంతో భేటీ అవుతారు. వరల్డ్ సిటీస్ సమ్మిట్ లీడర్స్ పీనరీలో ప్రసంగించడంతో పాటు ఎగ్జిబిషన్‌ను సందర్శించనున్నారు. సింగపూర్ పెవిలియన్, ఇన్వెస్టలర్ ఆలయ్, గూగుల్ టెక్నాలజీస్ స్టాల్స్‌ను పరిశీలించనున్నారు. అలాగే సీఈఈయం సమావేశం, సీఎం పార్టనర్‌షిప్ సమ్మిట్ 2026 బిజినెస్ రోడ్ షోలో కూడా సీఎం పాల్గొంటారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రితో పాటు పురపాలక శాఖ మంత్రి నారాయణ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, ఏడీసీ సీఈఓ షణ్మోహన్, సీఆర్డీఏ అధికారుల బృందం పాల్గొననుంది. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురావడం, రాజధాని అమరావతి అభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యాలను పెంచడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. జూన్ 16వ తేదీ రాత్రి 10 గంటలకు సీఎం చంద్రబాబు స్వదేశానికి తిరిగి రానున్నారు.

# అస్సాంలో ఐఎఎఫ్ విమానం కూలి ఐదుగురు సైనికులు మృతి



**జోర్హాట్**

భారత వైమానిక దళాని (ఐఎఎఫ్)కి చెందిన విమానం అస్సాంలోని జోర్హాట్ జిల్లాలో ఒక వైమానిక స్థావరంలో శనివారం ల్యాండ్ అవుతుండగా కూలిపో యింది. ఈ ప్రమాదంలో ఐదుగురు సిబ్బంది మరణించారు. విమానంలోని కో పైలెట్ ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని, తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. 'విధి నిర్వహణలో వుండగా స్క్వాడ్రన్ లీడర్ ప్రశాంత్ సింగ్, ఫ్లైట్ లెఫ్టినెంట్ శుభమ్ కుమార్, సార్జెంట్ జితేంద్ర శర్మ, అగ్నివీర్ వాయు ఖెమరం కుమవత్, అగ్నివీర్ వాయు డానిష్ ఆలమ్‌లు తమ జీవితాలను త్యాగం చేశారని ' సామాజిక మాధ్యమం ఎక్స్‌లో భారత వైమానిక దళం(ఐఎఎఫ్) ప్రకటించింది. శనివారం 43వ స్క్వాడ్రన్‌కు చెందిన ఎఎన్-32 విమానంలో కార్గోను తీసుకెళుతూ రౌరియా ఏరియాలో వైమానిక స్థావరంలో ల్యాండ్ అవుతుండగా ఈప్రమాదం సంభవించింది. దీనికి గల కారణాలను తెలుసుకోవడానికి కోర్ట్ ఆఫ్ ఇంక్వైరీని ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. విషయం తెలిసిన వెంటనే సీనియర్ ఐఎఎఫ్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే మొత్తంగా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌ను మూసివేశారు, ఎవరినీ లోపలకు అనుమతించ లేదు. విచారణలో విమానంలో సాంకేతిక లోపాలు ఏమైనా తలెత్తాయా?, ఇంజిన్ వైఫల్యం ఏమైనా జరిగిందా, లేదా ప్రమాదం జరిగిన సమయంలో వాతావరణ పరిస్థితులు వంటివి కీలకం కానున్నాయి. ప్రమాద సమయంలో కాక్‌పిట్‌లో ఉన్న వారిలో కో-పైలట్ మాత్రమే ప్రాణాలతో బయటపడటంతో, ప్రమాదం జరిగిన తీరును అర్థం చేసుకోవడానికి ఆయన ఇచ్చే వాంగ్మూలం ఈ విచారణలో అత్యంత కీలకం కానుంది. ఈ ఘటనపై భారత వైమానిక దళం అధికారికంగా స్పందిస్తూ, "ఈ విషాదకర ఘటనలో అమరులైన వీర జవాన్ల కుటుంబాలకు భారత వాయుసేన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది. ఈ కష్టకాలంలో అమరవీరుల కుటుంబాలకు వాయుసేన అండగా నిలుస్తుంది" అని పేర్కొంది.

# 16 ఏండ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్!

**-యూకే ప్రభుత్వం నిర్ణయం!**
**-సెక్సువల్ ఏఐ చాట్‌బాట్ల వినియోగంపై 18 ఏండ్ల లోపు వారికి నిషేధం**
**-సోమవారం అధికారికంగా నిబంధనలు ప్రకటించనున్న ప్రధాని**
**-సర్వేలో నిషేధానికి మద్దతుగా 90 శాతం మంది తల్లిదండ్రుల మొగ్గు**



**లండన్, జూన్ 13**

యూకే ప్రధాని కీర్ స్టార్మర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 16 ఏండ్ల లోపు పిల్లలకు హైరిస్క్ సోషల్ మీడియా యాప్స్‌ను బ్యాన్ చేయబోతున్నట్టు తెలిపింది. అలాగే 18 ఏండ్ల లోపు పిల్లలు సోషల్ మీడియాలో సెక్సువల్ ఏఐ చాట్‌బాట్లను వినియోగించకుండా నిబంధనలు పెట్టబోతున్నదని గార్డియన్ వార్తాసంస్థ తెలిపింది.సోమవారం ఈ నిర్ణయాన్ని స్టార్మర్ ప్రకటిస్తారని.. మంత్రులు ఏయే యాప్స్‌ను బ్యాన్ చేయాలో నిరయిస్తారని గార్డియన్ వెల్లడించింది. ఈ నిబంధనలపై 1,60,000లకు పైగా రిప్లైలు వచ్చాయని.. ప్రతి 10 మందిలో 9 మంది బ్యాన్ చేయాలని కోరారంటూ రిపోర్టులు చెప్తున్నాయి.

# భారత ఆర్మీ నూతన చీఫ్‌గా ధీరజ్ సేత్..

(మొదటి పేజీ తరువాయి)

1986లో ఆర్మర్డ్ కార్ప్స్ అధికారిగా భారత సైన్యంలో చేరారు. అప్పటి నుంచి వివిధ కీలక కమాండ్, స్టాఫ్, వ్యూహాత్మక బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు. సైనిక విద్యలోనూ ఆయనకు విశేష అనుభవం ఉంది. ఫ్రాన్స్‌లోని పారిస్ మిలిటరీ కాలేజీలో డిఫెన్స్ సర్వీసెస్ కమాండ్ అండ్ జనరల్ స్టాఫ్ కోర్సు పూర్తిచేశారు. అదేవిధంగా అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్న నావల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కూల్‌లో ఇంటర్నేషనల్ డిఫెన్స్ అక్విజిషన్ మేనేజ్‌మెంట్ కోర్సులో శిక్షణ పొందారు. ధీరజ్ సేథ్ ఎడారి ప్రాంతాల్లో సాయుధ రెజిమెంట్‌కు, అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో సాయుధ బ్రిగేడ్‌కు నాయకత్వం వహించారు. జమ్మూ-కాశ్మీర్‌లో తిరుగుబాటు నిరోధక దళానికి కమాండర్‌గా సేవలందించారు. అనంతరం సుదర్శన్ చక్ర కార్ప్స్‌కు నాయకత్వం వహించి ఢిల్లీ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్‌గా కీలక జాతీయ, అంతర్జాతీయ కార్యక్రమాలను పర్యవేక్షించారు. గత ఏడాది నిర్వహించిన 'ఆపరేషన్ సింధూర్' సమయంలో పూణే కేంద్రంగా ఉన్న సదరన్ కమాండ్‌కు ఆయన నాయకత్వం వహించారు. అనంతరం పశ్చిమ సరిహద్దు వెంబడి నిర్వహించిన త్రివిధ దళాల సంయుక్త విన్యాసాలను సమన్వయం చేశారు. అంగోలాలోని ఐక్యరాజ్యసమితి శాంతి భద్రతా మిషన్‌లోనూ ఆయన సేవలందించారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షాలపై హై అలర్ట్

**-భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తత**
**-అన్ని శాఖల మధ్య సమన్వయంతో చర్యలు**
**-ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణ**
**-సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక బృందాల మోహరింపు**
**-ట్రాఫిక్, విద్యుత్ తాగునీటి సేవలపై ప్రత్యేక దృష్టి**
**సమస్యాత్మక ప్రాంతాలకు టీమ్‌లను ముందుగా పంపండి**
**భారీ వర్షాల నేపథ్యంలో అధికారులకు సీఎం ఆదేశాలు**



**తెలంగాణ బ్యూరో, ప్రతినిధి**

వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను మోహరించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరాన్ని ప్రభావితం చేసే భారీ వర్షాలపై వాతావరణ శాఖ చేసిన హెచ్చరికలతో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని అధికార యంత్రాంగం హై అలర్ట్ ఉండాలని ఆదేశించారు. గతంలో భారీ వర్షాల సమయంలో నగరంలోని అనేక ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలవడం, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడటం, లోతట్టు ప్రాంతాల్లో నివాసితులు ఇబ్బందులు పడటం వంటి పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో ఈసారి ముందస్తు చర్యలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడటమే లక్ష్యంగా అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి వచ్చినా వెంటనే స్పందించేలా అధికారులు సిద్ధంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా వర్షపాతం ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. భారీ వర్షాల సమయంలో సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి తెలిపారు. పోలీస్ శాఖ, ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు, హైడ్రా, విద్యుత్ శాఖ, వాటర్ బోర్డ్ తోటి శాఖల సంబంధిత శాఖలు పరస్పర సహకారంతో పనిచేయాలని ఆదేశించారు. ఒక శాఖ చేపట్టే చర్యలను మరో శాఖ సమాచారం అందించడం ద్వారా సమస్యలను వేగంగా పరిష్కరించవచ్చని ప్రభుత్వం భావించింది. ఉదాహరణకు, రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది వెంటనే నీటిని తొలగించే చర్యలు చేపడితే, ట్రాఫిక్ పోలీసులు వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించి ప్రజలకు ఇబ్బందులు తగ్గించాలి. విద్యుత్ అంతరాయాలు ఏర్పడిన సందర్భాల్లో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి సరఫరా పునరుద్ధరించాలి. ఇలాంటి సమస్యలు చర్యల ద్వారా నగరంలో సాధారణ పరిస్థితులు కొనసాగేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. భారీ వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, కోర్ అర్బన్ రీజియన్ ప్రత్యేక కార్యదర్శితో పాటు ఇతర సీనియర్ అధికారులకు ముఖ్యమంత్రి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. యుద్ధ ప్రాతిపదికన పరిస్థితిని సమీక్షిస్తూ, అవసరమైన నిర్ణయాలు వెంటనే తీసుకోవాలని సూచించారు. కేవలం కార్యాలయాల్లో సమావేశాలు నిర్వహించడం కాకుండా, క్షేత్రస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను అంచనా చేయాలని ఆదేశించారు. వాతావరణ శాఖ నుంచి వచ్చే తాజా సమాచారం ఆధారంగా చర్యలను చేపట్టేందుకు ముందస్తు సన్నద్ధం కావాలని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరగకుండా అధికారులకు పూర్తి స్వేచ్ఛ కల్పించారు. హైదరాబాద్ నగరంలో ప్రతి వర్షాకాలంలో నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, కాలువలు పొంగిపొర్లే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ ప్రత్యేక బృందాలను మోహరించాలని ఆదేశించారు. భారీ వర్షాల ప్రారంభం కంటే ముందుగానే యంత్రాంగం సిద్ధంగా ఉండడం వల్ల నష్టాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. పంపులు, జేసీబీలు, అత్యవసర వాహనాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు కూడా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రధాన రహదారుల వద్ద నీటి నిల్వలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. వర్షాల కారణంగా నగర ప్రజలు ఎక్కువగా ఎదుర్కొనే సమస్యల్లో ట్రాఫిక్ అంతరాయాలు, విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, తాగునీటి సమస్యలు ప్రధానమైనవి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని, రద్దీ ప్రాంతాల్లో అప్రమత్త సిబ్బందిని నియమించాలని ఆలోచించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రమాదకరంగా మారే విద్యుత్ స్తంభాలు, తీగలను పరిశీలించి ప్రమాదాలను నివారించాలి, వాటర్ బోర్డ్ అధికారులు మరుగు నీరు తాగునీటిలో కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రజలకు అవసరమైన సేవలు నిరంతరాయంగా అందేలా అన్ని శాఖలు 24 గంటలు అందుబాటులో ఉండాలని సీఎం స్పష్టం చేశారు. భారీ వర్షాల సమయంలో ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని అధికారులు తెలిపారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్న సమయంలో జనం అప్రమత్తంగా ఉండి ప్రయాణాలను నివారించాలని, నీరు నిలిచిన ప్రాంతాల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల సూచనలను ప్రజలు పాటించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ఫేక్ న్యూస్, నమ్మదగని వార్తలు ప్రచారం చేయవద్దని సమాచారం. సోషల్ మీడియా ద్వారా వచ్చే అబద్ధ ప్రచారాలను నమ్మకుండా అధికారుల సమాచారం మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహాయక బృందాలు అన్ని సమయాల్లో అందుబాటులో ఉండాలని ప్రభుత్వం హామీ ఇచ్చింది. హైదరాబాద్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంలో భారీ వర్షాల సమయంలో సమర్థవంతమైన నిర్వహణ అత్యంత అవసరం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు, శాఖల మధ్య సమన్వయం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా వర్షాల వల్ల కలిగే ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపడుతోంది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు 24 గంటల పాటు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోనున్నారు. ప్రజల భద్రత, నగర సాధారణ జీవనాన్ని కొనసాగించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ఉంది.

# గడువుకు ముందే పంజాబ్ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముందస్తు ఎన్నికలకు కారణాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి మద్దతుగా నిలిచిన ఓటర్లకు కేజ్రీవాల్ కృతజ్ఞతలు తెలిపారు. బర్నాలా, మోగా, బటాలా, బటిండా మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్లుగా ఆప్ కౌన్సిలర్లు ఎన్నికయ్యారని, పార్టీ పాలనపై ప్రజలకున్న నమ్మకాన్ని ఇది ప్రతిబింబిస్తోందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్ కొనసాగుతారని, మరోసారి మాన్ సీఎం అయ్యేందుకు పార్టీ కార్యకర్తలందరూ కృషి చేయాలని కేజ్రీవాల్ కోరారు. గత నాలుగేళ్లుగా పంజాబ్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని, మద్దతును సాధించిందని అన్నారు. పార్టీల పేరు చెప్పకుండా విపక్షాలపై కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. ఒకటి 'చిట్టా పార్టీ', మరొకటి 'ఫైటింగ్ పార్టీ', మూడో పార్టీ 'ఈడీ పార్టీ' అని అభివర్ణించారు. డ్రగ్స్ సమస్యలు, అంతర్గత పోరాటాలు, సెంట్రల్ ఏజెన్సీలతో ప్రత్యర్థులను భయపెట్టే పార్టీలుగా వారిని పోల్చారు. ప్రజాసంక్షేమ, అభివృద్ధి కోసం పని చేసే పార్టీ ఆప్ మాత్రమేనని, పంజాబ్ నేతల్లో అత్యంత నిజాయితీ కలిగిన ముఖ్యమంత్రుల్లో భగవంత్ మాన్ ఒకరని ప్రశంసించారు. గత ప్రభుత్వాలు అవినీతి, కుంభకోణాల ఆరోపణలు ఎదుర్కొన్నాయని, మాన్ హయాంలో అలాంటి ఆరోపణలు ఒక్కటి కూడా లేవని అన్నారు. ఏవైనా తప్పులు చేసి ఉంటే ఈడీ, సీబీఐ చర్య తీసుకుని ఉండేవని అన్నారు. పంజాబ్‌లో పలు సంక్షేమ పథకాలను ఆప్ అమలు చేస్తోందని, ఉచిత విద్యుత్, రూ.10 లక్షల వరకూ ఆరోగ్య బీమా ప్రజలకు అందిస్తోందని కేజ్రీవాల్ గుర్తుచేశారు. జూలై నుంచి అర్హత కలిగిన మహిళలకు ప్రతినెలా రూ.1,000 ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. షెడ్యూల్డ్ కులాల మహిళలకు రూ.1,500 చొప్పున ఇస్తామని తెలిపారు. కేజ్రీవాల్ రోడ్‌షోలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియా, పంజాబ్ ఆప్ అధ్యక్షుడు అమన్ అరోరా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సినిమా ఫస్ట్ ఆఫ్ ఫెయిల్

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, సినిమా ఫస్ట్ హాఫ్ డిజాస్టర్ అయినప్పుడు సెకండ్ హాఫ్ పట్ల ప్రేక్ష?కుల్లో నిరాశ ఎలా ఉంటుందో.. ఈ ప్రభుత్వ పనితీరు కూడా అలాగే ఉందన్నారు. అమ్మ విలువ, అన్నం విలువ అవి లేనప్పుడే తెలుస్తాయని, ఇప్పుడు ప్రజలు అలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం 'తరుగు' పేరుతో రైతులను నిలువునా మోసం చేస్తోందని, ఎరువుల దుకాణాల వద్ద రైతులు మళ్లీ పాత రోజుల మాదిరిగా క్యూల్లో నిలబడే దుస్థితి వచ్చిందని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంచులు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే, రాహుల్ గాంధీకి మాత్రం సంచుల సంచులు డబ్బులు వెళుతున్నాయని ఆరోపించారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల ముందు బాండ్ పేపర్ పై రాసిచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని, దీనిపై సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. హిట్లర్ తనకు స్ఫూర్తి అని చెప్పుకున్న సీఎం రేవంత్ రెడ్డి నుంచి ప్రజలు ఇంకేం ఆశించలేరని, ఆయనకు డైలాగులు ఎక్కువ-పని తక్కువ అని ఎద్దేవా చేశారు. ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు అవమానం జరిగేలా వ్యవహరించిన వ్యక్తి రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. ప్రజలు పాలు ఇచ్చే బర్రెను వదిలి, తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టుగా కాంగ్రెస్‌ను ఎన్నుకున్నారని వ్యాఖ్యానిం చారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆరేనని, మళ్లీ కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి అవసరమని స్పష్టం చేశారు. "నాకు జన్మనిచ్చింది శోభమ్మ అయితే, రాజకీయంగా పునర్జన్మనిచ్చింది సిరిసిల్ల ప్రజలే" అని కేటీఆర్ భావోద్వేగం తో చెప్పారు. రూపాయి పంచకుండా, చుక్క మద్యం పంచకుండా ప్రజల ఆశీర్వాదంతో గెలిచినందుకు సిరిసిల్ల ఎమ్మెల్యేగా గర్వపడుతున్నానని తెలిపారు. కార్మిక, ధార్మిక క్షేత్రమైన సిరిసిల్లను కేసీఆర్ నాయకత్వంలో జిల్లాగా మార్చి రూపురేఖలు మార్చామని చెప్పారు. ఈ నెల 25 తర్వాత వేములవాడ నియోజకవర్గంలోని ప్రతి మండలాన్నీ స్వయంగా సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకుంటా నని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా గెలుపును ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, కొండూరి రవీందర్ రావు, తుల ఉమా, తోట ఆగయ్య, న్యాలకొండ అరుణ, జిందం కళ జిందం చక్రపాణి, చీటీ నర్సింగారావు, గూడూరి ప్రవీణ్, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, మాజీ మున్సిపల్ చైర్మెన్ రామతీర్థపు మాధవి, ఏనుగు మనోహర్ రెడ్డి, గజానంద రావు పాల్గొన్నారు.

# బీజేపీ తీరు అప్రజాస్వామికం

(మొదటి పేజీ తరువాయి)

కేసుకు సంబంధించి ఎవరు లీక్ చేశారనే విషయం విచారిస్తున్నామని చెప్పారు. ఎంతటి వారైనా పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని, విలువలను తుంగలో తొక్కి తిరిగి మాపైనే బురద జల్లుతున్నారని విమర్శించారు. అప్పుడు ఓటు చోరీ ..ఇప్పుడు సీటు చోరీ బీజేపీకే సాధ్యమని ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ఇలా వ్యవహరిస్తే మోడీ ప్రధాని అయ్యేవారా అంటూ ప్రశ్నించారు. బెంగాల్, మహారాష్ట్ర లో ఆ పార్టీ ఏం చేసిందో దేశ ప్రజలు చూశారని గుర్తు చేశారు. 12 ఏండ్లలో ఈ దేశానికి మోడీ చేసిందేమి లేదన్నారు. ప్రాంతీయ వాదాన్ని రెచ్చగొట్టి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందనే విషయాన్ని పవన్‌కళ్యాణ్ గుర్తుంచుకోవాలన్నారు. షబ్బీర్ అలీ ఆరోపణలు పై తొందరపడి స్పందించాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వ్యాఖ్యలపై షోకాజ్ నోటీస్ ఇచ్చామని తెలిపారు. ఫోర్త్ సిటీని అడ్డుకుంటామని బీఆర్ఎస్ అనడం మూర్ఖత్వమన్నారు. కాంగ్రెస్ పార్టీలో జీవన్ రెడ్డిది ముగిసిన అధ్యాయమని పేర్కొన్నారు. అరాచకం చేసైనా అధికారంలోకి వస్తామని బీజేపీ ఎంపీ అర్వింద్ చెప్పడాన్ని తప్పు పట్టారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇప్పుడున్న 8 మంది బీజేపీ ఎంపీలు కూడా ఓడిపోతారని అన్నారు. 2028లో రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని మహేష్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ?

# పాస్ పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీస్ భేష్

**19న ఢిల్లీలో జైశంకర్ చేతుల మీదుగా అవార్డు**





**హైదరాబాద్**

పాస్‌పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీసులకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. దేశంలోనే ఉత్తమ పోలీసు ధ్రువీకరణ సేవలకు గాను 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డు' వరించింది. 2025-26 సంవత్సరంలో పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో అత్యుత్తమ పనితీరుకు గాను తెలంగాణ పోలీస్ శాఖకు ఈ అవార్డు లభించింది. ఈ మేరకు తెలంగాణ పోలీస్ శాఖను కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎంపిక చేసింది. ఈ అవార్డును అందుకోవాల్సిందిగా డీజీపీ సీవీ ఆనంద్‌కు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ఆహ్వానం పంపింది. జూన్ 19న న్యూఢిల్లీలో డీజీపీ ఈ అవార్డును అందుకోనున్నారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జయశంకర్ చేతుల మీదుగా పురస్కార ప్రదానం జరుగనుంది. వేగవంతమైన, పారదర్శకమైన పోలీసు ధ్రువీకరణ సేవలకే ఈ గుర్తింపు లభించింది. సాంకేతిక ఆధారిత వెరిఫికేషన్ విధానం.. తెలంగాణ పోలీసులకు జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది. ప్రజా కేంద్రిత సేవలు, సమర్థవంతమైన పనితీరుకు మరో నిదర్శనంగా ఈ అవార్డు నిలిచింది. ఈ ఘనత దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచింది. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలకు ఈ అవార్డు ప్రేరణగా నిలవనుంది.

# ఏపీకి కేంద్రం భారీ గ్రాంట్



**, అమరావతి**

ఆంధ్రప్రదేశ్ లో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. 16వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు రాష్ట్రానికి మొత్తం రూ.16,627 కోట్ల గ్రాంట్ కేటాయించింది. ఈ నిధులు 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభమై వచ్చే ఐదేళ్ల కాలంలో విడుదల కానున్నాయి. మంజూరైన నిధుల్లో బేసిక్ గ్రాంట్ కింద రూ.13,302 కోట్లు, పెర్ఫార్మెన్స్ గ్రాంట్ కింద రూ.3,225 కోట్లు ఉన్నాయి. గతంలో 15వ ఆర్థిక సంఘం ద్వారా ఐదేళ్ల కాలానికి రూ.12,800 కోట్లు లభించగా, ఈసారి అదనంగా రూ.3,827 కోట్లు ఎక్కువగా కేటాయించడం విశేషం. ఈ నిధులను గ్రామాల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగించాల్సి ఉంటుంది. రోడ్ల నిర్మాణానికి కేవలం 10 శాతం వరకు మాత్రమే ఖర్చు చేసే అవకాశం ఉంది. మిగిలిన మొత్తాన్ని గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించనున్నారు.

# పెట్రోల్, డీజిల్, యూరియా ధరల పెరుగుదలతో సామాన్యుడిపై పెనుభారం




దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరల పెరుగుదల రైతు, కార్మికుడు, చిన్న వ్యాపారి, ఆటో డ్రైవర్, లారీ యజమాని ఇలా ప్రతి వర్గానికీ గుదిబండగా మారింది. ఇప్పటికే విత్తనాలు, పురుగుమందులు, కూలీల ఖర్చులు పెరిగిన నేపథ్యంలో యూరియా ధరలు కూడా పెరగడం రైతుల ఆందోళనను మరింత పెంచుతోంది. సాగు వ్యయం అధికమవడంతో పంటలకు గిట్టుబాటు ధరలు రాకపోవడం రైతులను నష్టాల బారిన పడేస్తోంది. ఇంధన ధరల పెరుగుదల రవాణా రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ట్రాక్టర్లు, మోటార్లు, వ్యవసాయ యంత్రాల వినియోగ ఖర్చులు పెరగడంతో భూమిని దున్నడం నుంచి పంటలను మార్కెట్‌కు తరలించే వరకు ప్రతి దశలో అదనపు భారాన్ని రైతులు మోస్తున్నారు. రవాణా ఖర్చులు పెరగడం వల్ల కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య ప్రజల బడ్జెట్‌ను దెబ్బతీస్తున్నాయి. పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా ప్రతి కుటుంబం జీవన వ్యయాన్ని తగ్గించుకోవడం కష్టమవుతోంది. విద్య, వైద్యం, ఆహారం, రవాణా వంటి అవసరాలపై ఖర్చులు పెరగడంతో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఆటో డ్రైవర్లు, టాక్సీ యజమానులు, లారీ డ్రైవర్లు ఇంధన ఖర్చులు పెరగడంతో ఆదాయం తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇంధన ధరల పెరుగుదల ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచే ప్రమాదం ఉంది. వస్తువుల ధరలు పెరగడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలోని అనేక రంగాలు ప్రభావితమవుతున్నాయి. ప్రజల విజ్ఞప్తి స్పష్టంగా ఉంది -- పెట్రోల్, డీజిల్, యూరియా ధరలను నియంత్రించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలి. రైతులకు ఎరువులను సబ్సిడీతో అందించడంతో పాటు ఇంధన ధరలను తగ్గించి ఉపశమనం కల్పించాలి. ధరల పెరుగుదలతో సామాన్యుడు, రైతు, కార్మికుడు, చిన్న వ్యాపారి ఇలా ప్రతి వర్గం ఆర్థిక భారాన్ని మోస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రజల జీవన వ్యయాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాల్సిన అవసరం అత్యవసరమైంది.

వ్యాసకర్త
చింతల శ్రీనివాస్ రెడ్డి
ప్రధాన కార్యదర్శి, రెడ్డి సంఘాల ఐక్యవేదిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా



# ప్రారంభంకానున్న బీఎల్ఏ-2 సభ్యుల శిక్షణా తరగతులు

**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఎల్ఏ–2 సభ్యుల శిక్షణా కార్యక్రమం ఈ నెల 14వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు సీతారాంపూర్‌లోని పీఎం కన్వెన్షన్‌లో జరగనుంది. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, టీపీసీసీ ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్, పార్లమెంట్ పరిశీలకుడు కూన శ్రీశైలం గౌడ్ తదితర సీనియర్ నాయకులు హాజరుకానున్నారు. ప్రతి డివిజన్ నుంచి బీఎల్ఏ–2 సభ్యులు తప్పనిసరిగా హాజరై ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఓటరు జాబితా పరిశీలన, ఫారం–6, 7, 8 వినియోగం, బూత్ స్థాయి బాధ్యతలపై శిక్షణ పొందనున్నారు. సభ్యులు రిజిస్ట్రేషన్ చేసుకుని ఐడి కార్డులు పొందే అవకాశం కల్పించబడుతుంది. బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి బీఎల్ఏ–2 సభ్యుల పాత్ర కీలకమని, అందరూ సమన్వయంతో పనిచేసి ఈ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. జూన్ 14న బీఎల్ఏ–2 సభ్యుల శిక్షణా తరగతులు ఘనంగా నిర్వహించనున్నారు.

# ప్రైవేట్ జూనియర్ కాలేజీల ఫీజుల దోపిడీపై ఆగ్రహం

**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ ఇంటర్మీడియట్ కాలేజీల ఫీజుల దందా మితిమీరిపోతోంది. చదువు చెప్పే విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలుగా మారి మధ్యతరగతి కుటుంబాలపై భారాన్ని మోపుతున్నాయి. ట్యూషన్ ఫీజులు మాత్రమే కాకుండా బుక్స్, మెటీరియల్స్, బస్సులు, స్పెషల్ క్లాసులు, అదనపు వసూళ్ల పేరుతో తల్లిదండ్రులను గుదిబండగా మార్చుతున్న యాజమాన్యాలపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. అడిగినంత ఫీజులు కట్టలేక అనేక కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు ఈ దోపిడీని క్షమించరాని నేరంగా అభివర్ణిస్తూ, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. విద్య హక్కు... దోపిడీ కాదు! ఫీజుల భారం తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు.

# మోదీ నాయకత్వంలో భారత్ గ్లోబల్ శక్తిగా ఎదుగుతోంది

- ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ వేదికపై గ్లోబల్ శక్తిగా ఎదుగుతోందని బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనే మోదీ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. గత దశాబ్దంలో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, జాతీయ భద్రత విషయంలో రాజీలేని వైఖరి అవలంబిస్తున్నామని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్, జీఎస్టీ, త్రిపుల్ తలాక్ రద్దు, ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామమందిర నిర్మాణం, మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి నిర్ణయాలు దేశ చరిత్రలో మైలురాళ్లుగా నిలిచాయని అన్నారు. మహిళా సాధికారతకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులకు పీఎం కిసాన్, పంటల బీమా, ఎరువుల సబ్సిడీ ద్వారా కేంద్రం అండగా నిలుస్తోందని వివరించారు. త్వరలోనే భారత్ విశ్వగురువు స్థాయికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర ప్రతినిధి వికాస్ రావు, బాస సత్యనారాయణ రావు, గుజ్జ శ్రీనివాస్, కార్పొరేటర్ బండ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మోదీ నాయకత్వంలో భారత్ గ్లోబల్ శక్తిగా ఎదుగుతోందని ఎమ్మెల్సీ అంజిరెడ్డి పేర్కొన్నారు.

# ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

**ఎలిగేడు, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**




ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సుల్తానాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటు చేశారు. దీంతో ఎలిగేడు మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు ఆధార్ సేవలు మరింత దగ్గరగా అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థులు, రైతులు, ప్రజలు తమ ఆధార్ కార్డు సమస్యలను పరిష్కరించుకోవడం ద్వారా కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి సులభతరం కానుంది. ఆధార్ కార్డులో తప్పులను సవరించుకునే అవకాశం కలగడంతో పథకాల అమలులో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుంది. తమ మండలానికి సమీపంలోనే ఆధార్ నమోదు కేంద్రం ఏర్పడటంపై ఎలిగేడు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

- కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ , సిరిసిల్ల, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల సేవా స్ఫూర్తితో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మన బడి--మన బాధ్యత, స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. కరీంనగర్ నగరంలోని 37వ డివిజన్ కుమార్‌వాడి ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో కార్పొరేటర్ చంద్ర (టింకూ) స్వయంగా శ్రమదానం చేసి పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రం చేశారు. 53వ డివిజన్ మోరీలలో పేరుకుపోయిన చెత్తను శ్వేత రామన్ పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. రూరల్ మండలంలోని తీగలగుట్టపల్లి ప్రభుత్వ పాఠశాలలో మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమం



జరిగింది. తరగతి గదులు, బెంచీలు, కిటికీలు, తలుపులు శుభ్రపరిచి విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జడ్పీహెచ్ఎస్‌లో బండి సంజయ్ స్వయంగా చీపురు పట్టి తరగతి గదులను శుభ్రం చేశారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకుని, డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు, అదనపు తరగతి గదులకు రూ.20 లక్షల సాయం ప్రకటించారు. పదో తరగతి విద్యార్థులందరికీ ఉచిత సైకిళ్లు, పరీక్ష ఫీజులు తన వేతనం నుండి చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

# సూదిని పద్మా రెడ్డిని కలిసిన యాదిలాల్

**ఆమనగల్లు, జూన్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**



సీఎం రేవంత్ రెడ్డి మామ సూదిని పద్మా రెడ్డిని శనివారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎద్మ మాధవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు బట్టు నర్సిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు కాయితి సాయి రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డితో హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి పద్మారెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. మాజీ జెడ్పీ చైర్మన్ దివంగత వ్యాప గోపాల్ రెడ్డి శతజయంతి వేడుకల నిర్వహణపై ఆయనతో చర్చించారు. అదేవిధంగా ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు అనువైన స్థలం కేటాయింపు, భవనాల నిర్మాణానికి ప్రభుత్వపరంగా తగిన సహకారం అందేలా చూడాలని యాదిలాల్ కోరారు.

# గుండెపోటుతో వృద్ధురాలి మృతి

–తరిగోపుల గ్రామంలో విషాదం

**నందికొట్కూరు, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



జుపాడుబంగ్లా మండలం తరిగోపుల గ్రామానికి చెందిన పేరుమాల్ల చెన్నమ్మ (75) గుండెపోటు కారణంగా మృతి చెందారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుమారుడు సిఐ సత్యబాబు, కుమార్తె లిప్రమీల (హెడ్ నర్స్)లితో పాటు కుటుంబ సభ్యులు చెన్నయ్య మరియు వారి కుటుంబానికి గాఢ సానుభూతి తెలిపారు. పెరుమాల్ల చెన్నమ్మ మృతి కుటుంబానికి తీరని లోటు మిగిల్చిందని, బంధువులు లోకసముద్రంలో మునిగిపోయారని గ్రామస్థులు పేర్కొన్నారు.

# రక్త దానం చేసి ప్రాణాలు కాపాడుదాం

- గాలిపెల్లి కుమార్



**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా కరీంనగర్ బొమ్మకల్‌కు చెందిన గాలిపెల్లి కుమార్ సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటి వరకు 55 సార్లు రక్తదానం చేసి, తన మిత్రులతో కలిపి 8,000 మందికి పైగా ప్రాణాలను కాపాడిన మెగా బ్లడ్ డోనర్‌గా గుర్తింపు పొందారు. కోవిడ్ సమయంలో 120 మందికి ప్లాస్మా అందించి ప్రాణాలు కాపాడగా, 150 మందికి ఉచిత ఆక్సిజన్ అందించారు. 14 సంవత్సరాలుగా రక్తదాన చైతన్య యుద్ధంలో ముందుండి, 60 రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసేమియా బాధిత చిన్నారులకు సహాయం చేశారు. సామాజిక మాధ్యమాల ద్వారా 12,000 మందికి పైగా రక్తదానంపై అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉన్న 18--60 ఏళ్ల వయస్సు గల ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కుమార్ పిలుపునిచ్చారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే మాటను ఆచరణలో చూపుతూ గాలిపెల్లి కుమార్ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# జూడో అసోసియేషన్ సమీక్ష సమావేశం



**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జూడో క్రీడ అభివృద్ధి కోసం కరీంనగర్ జూడో అసోసియేషన్ కీలక సమావేశం నగరంలోని తారక హోటల్‌లో జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు సాధవేణి వినయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 2026 సంవత్సరానికి సంబంధించిన భవిష్యత్ కార్యాచరణపై చర్చించి ప్రణాళికలను ఆమోదించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి దామోదర్, ఉపాధ్యక్షుడు వాసు, సభ్యులు పాల్గొన్నారు. జూడో క్రీడ అభివృద్ధి కోసం 2026 ప్రణాళికలను అసోసియేషన్ ఆమోదించింది.

## నూతన కలెక్టరేట్ పనుల పరిశీలన



**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంతో కలిసి నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే అన్ని పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రధాన గేటు, కాంపౌండ్ వాల్, రోడ్లు, భవనాల పనుల పురోగతిని పరిశీలించి, కాంట్రాక్టర్‌కు సూచనలు చేశారు. హెలిప్యాడ్ ప్రాంతం, అంబేద్కర్ స్టేడియం వరకు రోడ్డు మార్గాన్ని పరిశీలించి భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ప్రారంభోత్సవానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, కమిషనర్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ నరసింహాచారి, టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే కలెక్టరేట్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం





**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం లభించింది.

## మహిళలపై గొలుసు దొంగలు హల్చల్

**చేగుంట, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చేగుంట మండలంలో శనివారం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన ధనలక్ష్మి అనే మహిళపై గొలుసు దొంగలు హల్చల్ చేశారు. ఇద్దరు దుండగులు బైక్‌పై వచ్చి అడ్రస్ అడిగినట్టుగా మాటల్లో పెట్టి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును లాక్కోవడానికి ప్రయత్నించారు. మహిళ అప్రమత్తమవడంతో సగం పుస్తెలతాడును మాత్రమే తెంచుకొని దుండగులు పరారయ్యారు. వెంటనే ఆమె పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విచారణ ప్రారంభించారు. పోలీసులు మహిళలు వాకింగ్‌కు వెళ్లేటప్పుడు లేదా బహిరంగ ప్రదేశాల్లో ఒంటరిగా ప్రయాణించే సమయంలో అపరిచితులపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చేగుంటలో జరిగిన ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది.

# ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

**-- కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పారదర్శకంగా, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశంలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్--2010 అమలు, రిజిస్ట్రేషన్లు, అనుమతుల జారీపై సమీక్ష జరిగింది. ఆసుపత్రుల యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కోకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తులను నిర్దేశిత గడువులో పరిష్కరించి, మూడు నెలల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు పరిశీలించిన తర్వాతే ఎన్ఓసీలు జారీ చేయాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీరామ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు ఆకుల శైలజ, ప్రధాన కార్యదర్శి మహేష్, కోశాధికారి నీలిమా, పోలీసు శాఖ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు.

# మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా

**-హవేలీ ఘన్‌పూర్‌లో ఎక్సైజ్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు**





**మెదక్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మెదక్ జిల్లాలో మత్తు పదార్థాల రవాణా, విక్రయం, వినియోగాన్ని అరికట్టేందుకు ఎక్సైజ్ పోలీసులు విస్తృత చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం హవేలీ ఘన్‌పూర్ మండల కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మాన్ సింగ్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రధాన రహదారులపై ప్రత్యేక నిఘా పెట్టి, అనుమానాస్పద వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాన్ సింగ్ మాట్లాడుతూ, “గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి. ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలి” అని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో అల్ట్రాటెక్ కార్మికుడు మృతి



**పాలకుర్తి, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలకుర్తి మండలం రామారావుపల్లి గ్రామంలో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ పర్మనెంట్ కార్మికుడు దుర్గం మల్లయ్య (55) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంటినుంచి డ్యూటీకి బయలుదేరిన కొద్దిసేపటికే వేగంగా వెళ్తున్న లారీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. సంఘటనపై బసంతనగర్ ఎస్ఐ నూతి శ్రీధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాద దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డవడంతో లారీని గుర్తించి పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. మృతుని కుటుంబానికి కంపెనీ యాజమాన్యం ఉద్యోగం, దహన సంస్కారాలకు రూ.30 వేల సాయం, రూ.20 లక్షల ఇన్సూరెన్స్, ఈపీఎఫ్ డబ్బులు, భార్యకు పెన్షన్ ఇవ్వడానికి అంగీకరించింది. మల్లయ్య అకాల మరణంపై కార్మిక సంఘం నాయకులు, తోటి కార్మికులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సీసీ కెమెరాలో రికార్డైన ప్రమాద దృశ్యాలు వైరల్‌గా మారాయి.

# ట్రామా కేసుల్లో గోల్డెన్ అవర్ కీలకం

**-- మెడికవర్ వైద్యులు రాజీవ్‌రెడ్డి, వేణుగోపాల్**




**పెద్దపల్లి, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాజీవ్‌రెడ్డి, డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంటను వైద్యరంగంలో ‘గోల్డెన్ అవర్’గా పరిగణిస్తారని, ఈ సమయంలో సరైన చికిత్స అందితే మెదడు, వెన్నెముక, అంతర్గత అవయవాలకు జరిగిన నష్టాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. యువత అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రమాద స్థలంలో వీడియోలు తీయడం కంటే బాధితుడిని రక్షించే దిశగా ముందుకు రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తలకు గాయాలు, వెన్నెముక దెబ్బతినడం, అంతర్గత రక్తస్రావం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయని, తలనొప్పి, వాంతులు, మూర్ఛ, స్పృహలో మార్పులు ఉంటే వెంటనే న్యూరో వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక చికిత్సపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని, ప్రమాద బాధితులకు సహాయం చేసే వారిపై చట్టపరమైన ఇబ్బందులు ఉండవని, ప్రభుత్వం గుడ్ సమారిటన్ నిబంధనల ద్వారా రక్షణ కల్పిస్తోందని వైద్యులు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని వైద్యులు స్పష్టం చేశారు.

# పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- కేంద్ర మంత్రి బండి సంజయ్**



**సిరిసిల్ల/కరీంనగర్ , జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల సేవా స్ఫూర్తితో, కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మన బడి--మన బాధ్యత, స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. సిరిసిల్లలోని కుసుమ రామయ్య జడ్పీహెచ్ఎస్‌లో బండి సంజయ్ స్వయంగా తరగతి గదులను శుభ్రం చేసి, డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు, అదనపు తరగతి గదులకు రూ.20 లక్షల సాయం ప్రకటించారు. పదో తరగతి విద్యార్థులందరికీ ఉచిత సైకిళ్లు, పరీక్ష ఫీజులు తన వేతనం నుండి చెల్లిస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ నగరంలోని కుమార్‌వాడి ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో కార్పొరేటర్ చంద్ర టింకూ శ్రమదానం చేసి పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. 53వ డివిజన్ మోరీలలో చెత్త తొలగింపు పనులను శ్వేత రామన్ పర్యవేక్షించారు. తీగలగుట్టపల్లి ప్రభుత్వ పాఠశాలలో మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కరీంనగర్ నగరంలోని భగత్‌నగర్ పోలీస్‌క్వార్టర్స్ ప్రాథమిక పాఠశాలలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత మనందరి బాధ్యత అని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. స్మార్ట్ సిటీ నిధుల కింద రూ.14 కోట్లతో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, రూ.10 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బండి సంజయ్, సునీల్ రావు పిలుపునిచ్చారు.

## బీఆర్ఎస్ నాయకుల అరెస్టులతో వేడెక్కిన రాజకీయం




**పాలకుర్తి, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సింగరేణి కార్మికుల సమస్యల సాధన కోసం గోదావరిఖనిలో జీఎం కార్యాలయ ముట్టడికి వెళ్లకుండా పాలకుర్తి మండలంలోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.అరెస్టయిన వారిలో ఈశాల తక్కల్లపల్లి గ్రామ సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సతీష్ కుమార్, అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరవింద్‌తో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు.బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు, అక్రమ అరెస్టులు చేసినా సింగరేణి కార్మికుల సమస్యలపై చేపట్టిన జీఎం కార్యాలయ ముట్టడిని ఆపలేకపోయిందని, ధర్నా విజయవంతమైందని తెలిపారు. పాలకుర్తి మండలంలో బీఆర్ఎస్ నాయకుల అరెస్టులు రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించాయి.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహణ



**హుజురాబాద్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రాణదాతలుగా నిలిచే రక్తదానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



**పాలకుర్తి, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలకుర్తి మండల కేంద్రంలో శనివారం పోచమ్మ బోనాల పండుగను గ్రామస్థులు అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో కొత్త కుండలతో తలపై బోనం ఎత్తి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. డప్పు చప్పుళ్లు, పంబాల కళాకారుల ప్రదర్శనలు, శివసత్తుల పునకాల నడుమ గ్రామం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది.వర్షాకాలం ప్రారంభంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని అమ్మవారికి మొక్కులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దపల్లి తిరుమల ఆజిమల్లు, ఉప సర్పంచ్ ఐద బుగ్గ రామస్వామి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు. పాలకుర్తి గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంలో పోచమ్మ బోనాల పండుగ ఘనంగా జరిగింది.

## ఐఐటి--ఎన్ఐటిలో సీట్లు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులు

**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జేఓఎస్ఏఏ -- 2026 మొదటి రౌండ్ కౌన్సిలింగ్ ద్వారా అల్ఫోర్స్ ఐఐటి అకాడమీకి చెందిన 108 మంది విద్యార్థులు జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించారు.వీరిలో 31 మంది ఐఐటిలలో, 36 మంది ఎన్ఐటిలలో, 16 మంది ఐఐఐటిలలో, మరో 25 మంది ఐఐఎస్టీ, బీఐటీ, జీఫ్టీఐ, ఎస్ఎన్ఐఈటీ, ఎన్ఐఈఎల్ఐటీ, సీయూహెచ్ వంటి సంస్థల్లో సీట్లు పొందారు.యూజీఈఈ ద్వారా జి. ఆశిస్ రెడ్డి, జేఈఈ (మెయిన్) పర్సంటైల్ ద్వారా కుమారి పటేల్ అక్షయ రెడ్డి ఐఐఐటి--హైదరాబాద్‌లో సీట్లు సాధించడం విశేషమని అకాడమీ చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి తెలిపారు. మొదటి రౌండ్‌లోనే 108 మంది విద్యార్థులు సీట్లు పొందడం ఆనందకరమని, రాబోయే రౌండ్లలో మరిన్ని విద్యార్థులు జాతీయ స్థాయి సంస్థల్లో ప్రవేశం పొందుతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.సీట్లు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను చైర్మన్ మనస్ఫూర్తిగా అభినందించారు.

## బీఎల్ఏల శిక్షణ అవగాహన సదస్సులో పాల్గొన్న వొడితల ప్రణవ్

**హుజురాబాద్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ శనివారం బీఎల్ఏల శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొని బీఆర్ఎస్ నేత కౌశిక్ రెడ్డి, హరీష్ రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.ఉప ఎన్నికల తర్వాత హుజురాబాద్ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించలేదని, కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఏం పని చేశాడో చెప్పే దమ్ము లేదని మండిపడ్డారు. హరీష్ రావు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు హుజురాబాద్‌కు ప్రత్యేక ప్యాకేజ్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.హుజురాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం, సర్పంచుల స్థానంలో మొదటి స్థానం, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముందంజలో ఉండటం కాంగ్రెస్ బలాన్ని చూపిస్తున్నదని ప్రణవ్



పేర్కొన్నారు. ఇకపై హుజురాబాద్‌లో ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణమాఫీ, వడ్ల--మక్కల కొనుగోలు వంటి సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగాయని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు నిధులను పూర్తిగా ఇవ్వలేదని, ప్రజలు కౌశిక్ రెడ్డిని తిరస్కరిస్తూ కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, వైస్ చైర్‌పర్సన్ అంజలి, కౌన్సిలర్లు, సర్పంచులు, మార్కెట్ చైర్మన్‌లు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా ఇంచార్జీలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.హుజురాబాద్ ఇకపై కాంగ్రెస్ అడ్డా అని వొడితల ప్రణవ్ స్పష్టం చేశారు.

## ఘనంగా స్వచ్ఛ పాఠశాల - - స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహణ

**కరీంనగర్, హుజురాబాద్, హుస్నాబాద్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుపరిపాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపుమేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మన బడి--మన బాధ్యత, స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.బొమ్మకల్ 6వ డివిజన్‌లో కార్పొరేటర్ మేకల వెంకటేష్ ఆధ్వర్యంలో, హుజురాబాద్ జడ్పీహెచ్ఎస్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని, ఉప్పల్ జడ్పీహెచ్ఎస్‌లో బీజేపీ శ్రేణులు పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. కరీంనగర్ నగరంలోని 66వ డివిజన్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో, 38వ డివిజన్ లక్ష్మీనగర్ ప్రభుత్వ పాఠశాలలో కూడా పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండలంలో పలు గ్రామాల్లో, అలాగే పొట్లపల్లి,



మహమ్మదాపూర్, మీర్జాపూర్, బల్లు నాయక్ తండ, పందిళ్ళ, వంగరామయ్యపల్లి గ్రామాల్లో పాఠశాలలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతూ, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ఇల్లు, పాఠశాల నుంచే ప్రారంభమవుతుందని, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, మౌలిక వసతుల కల్పన కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచి, పిల్లలను చేర్పించడం ద్వారా విద్యాభివృద్ధి సాధ్యమని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు.

## 12 ఏళ్ల రజక బాలికపై జరిగిన ఘటనపై రజక సంఘం ఆగ్రహం

**పెద్దపల్లి, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఖమ్మం పట్టణంలో 12 ఏళ్ల రజక బాలికపై జరిగిన దారుణ ఘటనపై రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రమేష్ బొడ్డుపల్లి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధితురాలికి తక్షణమే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని, నిందితుడికి ఉరిశిక్ష పడేలా ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్



చేశారు.ప్రస్తుతం బాలిక తిరిగి నడవలేని స్థితిలో ఉందని వైద్యులు చెబుతున్న నేపథ్యంలో, ఆమె భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు రజక జేఏసీ, తెలంగాణ రజక సమాజం తరపున పోరాటం కొనసాగిస్తామని రమేష్ బొడ్డుపల్లి స్పష్టం చేశారు.నిందితుడికి కఠిన శిక్ష పడే వరకు రజక సమాజం బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## పూసల కులానికి డీఎన్‌టీ హోదా లభించడం చారిత్రాత్మక విజయం

**పెద్దపల్లి, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దశాబ్దాలుగా సామాజిక గుర్తింపు కోసం ఎదురుచూస్తున్న పూసల కులాన్ని డీనోటిఫైడ్ నోమాడిక్ ట్రైబ్స్ జాబితాలో చేర్చిన ప్రభుత్వ నిర్ణయం పట్ల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.ఈ సందర్భంగా



పూసల సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.పూసల సంఘం రాష్ట్ర నాయకుడు గుడ్ల సమ్మయ్య మాట్లాడుతూ,150 ఏళ్లుగా సరైన గుర్తింపు లేక సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న సంచార జాతులకు ఇది చారిత్రాత్మక ఘట్టం అని పేర్కొన్నారు. బీసీ కమిషన్ సిఫారసుల మేరకు 51 కులాలను డీఎన్‌టీ జాబితాలో చేర్చినట్లు తెలిపారు.ఇకపై విద్యా, ఆర్థిక, సామాజిక రంగాల్లో సంచార జాతులు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అందుతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.పూసల కులానికి డీఎన్‌టీ హోదా లభించడం చారిత్రాత్మక విజయమని సంఘం నాయకులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

**ఖానాపూర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సుర్జాపూర్ గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుని కుమారుడు బూసి నరేందర్‌తో పాటు గ్రామ ప్రజలు ఖానాపూర్ సూపరింటెండెంట్‌కు రాతపూర్వకంగా విజ్ఞప్తి చేస్తూ, రోగికి సరైన పరీక్షలు చేయకుండా



నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులు, డ్యూటీ డాక్టర్లు, సిబ్బందిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.హుస్సేన్ రాత్రి ఆసుపత్రికి వచ్చినప్పుడు ఛాతి నొప్పి, శ్వాస సమస్యలు ఉన్నప్పటికీ కేవలం ఇంజెక్షన్ ఇచ్చి పంపించారని, తెల్లవారుజామున మళ్లీ నొప్పి పెరిగి మరణించారని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటల వైద్య సేవలు అందిస్తామని చెప్పినా, నిర్లక్ష్యం కొనసాగుతుండటం బాధాకరమని వారు విమర్శించారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో నిరసనలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు.సుర్జాపూర్ ప్రజలు బాధితుడి మరణానికి కారణమైన వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మెగా ఉచిత క్యాన్సర్ శిబిరం

**బెల్లంపల్లి, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్‌లోని అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ శ్రీనాథ్ భరద్వాజ్ ఆధ్వర్యంలో త్వరలో బెల్లంపల్లి పట్టణంలో మెగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, అవగాహన శిబిరం నిర్వహించనున్నట్లు తాజ్ బాబా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్మాన్ భాయ్ తెలిపారు.ఈ శిబిరం ద్వారా బెల్లంపల్లి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచిత క్యాన్సర్



పరీక్షలు, వైద్య సలహాలు, అవగాహన కార్యక్రమాలు అందించబడతాయి. డాక్టర్ శ్రీనాథ్ భరద్వాజ్ వైద్య సేవల ద్వారా వందలాది క్యాన్సర్ బాధితులకు నూతన జీవితం ప్రసాదించారని, ఆయన కృషి ఆదర్శనీయమని ఉస్మాన్ భాయ్ పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం -- సేవే మా ధ్యేయం అని నిర్వాహకులు తెలిపారు.

# దుబాయ్ ప్రమాద బాధితుల మృతదేహాలను స్వస్థలాలకు పంపాలి

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు వలస కార్మికుల మృతదేహాలను త్వరగా స్వస్థలాలకు పంపించాలని చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం విజ్ఞప్తి చేశారు. దుబాయ్ పర్యటనలో భాగంగా శుక్రవారం 'బుర్జీల్' ఆసుపత్రిని సందర్శించిన ఆయన మృతదేహాలను పరిశీలించి, ఆసుపత్రి ప్రతినిధులను కలిశారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు, గాయపడిన వారికి భారీ ఆర్థిక సాయం ప్రకటించిన బుర్జీల్ హోల్డింగ్స్ చైర్మన్ డా. షంషీర్ వయలిల్ మానవతా దృక్పథానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.డా. షంషీర్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కంపెనీ ప్రతినిధులు విజయ్‌కుమార్, అహ్మద్ బిన్ సులేమాన్, డా. పంకజ్ కుమార్ భట్‌లను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సాయం చెక్కులు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు సత్యం గౌడ్, సామాజిక కార్యకర్తలు శ్రీనివాస్ రావు, షామ్యూల్, సలావుద్దీన్, ఎస్వి రెడ్డి, మహిపాల్ యాదవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మృతదేహాలను త్వరగా స్వస్థలాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు.

# తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్‌లో ఎస్ఆర్ఆర్ విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ 12వ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు రెండు కాంస్య పతకాలు సాధించి కళాశాలకు కీర్తి తీసుకువచ్చారు.బి.ఏ. ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఈ. విష్ణువర్ధన్ 20,000 మీటర్ల రేస్‌వాక్ విభాగంలో కాంస్య పతకం సాధించగా, దుర్గం మాలుపతి 100 మీటర్ల పరుగుపందెంలో 10.70 సెకన్ల టైమింగ్‌తో కాంస్య పతకం కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ నితిన్ పాఠక్, టి. రాజయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కె. సురేందర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డా. బి. అశోక్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఇతరులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎస్ఆర్ఆర్ విద్యార్థుల విజయాలు కళాశాలకు గర్వకారణమని యాజమాన్యం పేర్కొంది.

# బండి సంజయ్‌పై జనసేన నేత బేతి మహేందర్ రెడ్డి తీవ్ర విమర్శలు




**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కేటాయించిన 840 కోట్ల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ నిధులు కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో రాలేదని, ఆయనకు ఈ నిధులతో ఎలాంటి సంబంధం లేదని జనసేన పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఈ నిధులు కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ నివేదికల ఆధారంగా కేటాయించబడ్డాయని, కరీంనగర్‌తో పాటు వరంగల్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లకు కూడా నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. కరీంనగర్‌కు కేటాయించిన 840 కోట్లలో కేంద్రం 210 కోట్లు మాత్రమే ఇస్తుందని, మిగతా 630 కోట్లు హడ్కో రుణంగా రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకోవాల్సి ఉంటుందని వివరించారు.బండి సంజయ్ 20 వేల కోట్లకు పైగా నిధులు తెచ్చానని చెప్పిన విషయంలో ఏ శాఖకు, ఏ పనులకు నిధులు తెచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. కరీంనగర్‌కు వచ్చిన నిధులు బండి సంజయ్ వ్యక్తిగత చొరవతో కాదని, కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారమే మంజూరయ్యాయని జనసేన నేత బేతి మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# జగనన్న కాలనీలో చిమ్మ చీకటి

మౌలిక వసతుల లోపంపై సిపిఎం ఆగ్రహం



**నందికొట్కూరు, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నందికొట్కూరు కొణిదెల రోడ్డులోని జగనన్న కాలనీలో వీధి లైట్లు వెలగకపోవడంతో ప్రజలు చిమ్మ చీకటిలో జీవనం సాగిస్తున్నారు. దొంగల భయం, విషసర్పాల భయంతో కాలనీ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం. నాగేశ్వరరావు ప్రభుత్వంపై మండిపడ్డారు. కనీస మౌలిక వసతులు అయిన కరెంటు, రోడ్లు, నీటి వసతి, ప్రజా పంపిణీ చౌక డిపో, అంగన్వాడి సెంటర్, వితంతువులు, వికలాంగులు, వృద్ధులకు పెన్షన్లు అందించకపోతే ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.కాలనీ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే తీవ్ర నిరసనలు తప్పవని సిపిఎం నాయకులు స్పష్టం చేశారు.


# గూడెం ఆలయ అభివృద్ధి, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన



**మంచిర్యాల, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మంచిర్యాల జిల్లాలో గూడెం శ్రీరామసహిత సత్యనారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధి పనులు, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలతో కొత్త ఊపు వచ్చింది.శనివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ప్రేమసాగర్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ కలిసి ఆలయ పునరుద్ధరణ పనులు, రూ.74.40 కోట్ల వ్యయంతో మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, రైతులకు సాగునీరు అందుబాటును మెరుగుపరిచే లక్ష్యంతో ఈ పథకాలు ప్రారంభమయ్యాయని, వందల ఎకరాలకు నీరు అంది రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందని పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు కొత్త ఊపునిస్తున్నాయని ప్రజాప్రతినిధులు తెలిపారు.

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం మానవేత్వానికి ప్రతీక

ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకునే ప్రపంచ రక్తదాతల దినోత్సవం, స్వచ్ఛంద రక్తదాతల సేవలకు కృతజ్ఞతలు తెలపడం మాత్రమే కాకుండా సురక్షితమైన రక్తం అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పించే ఒక మహత్తర సందర్భం. రక్తం అనేది కృత్రిమంగా తయారు చేయలేని జీవద్రవం. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవ సమస్యలు, క్యాన్సర్, థలసీమియా వంటి వ్యాధుల సమయంలో రక్తం ప్రాణదాయకంగా మారుతుంది. అటువంటి సందర్భాల్లో రక్తదాతలు నిజమైన ప్రాణదాతలుగా నిలుస్తారు. రక్త గ్రూపుల వ్యవస్థను కనుగొన్న శాస్త్రవేత్త కార్ల్ ల్యాండ్‌స్టైనర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆయన ఆవిష్కరణ ఆధునిక బ్లడ్ బ్యాంకింగ్ వ్యవస్థకు పునాది వేసింది. 2026 థీమ్ మానవత్వపు ఒక చుక్క -- రక్తదానం చేయండి, ప్రాణాలను కాపాడండి రక్తదానం యొక్క గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుంది. ఒక్క యూనిట్ రక్తం అనేక జీవితాలను కాపాడగలదు. ఇది కేవలం వైద్య అవసరమే కాదు; మానవత్వం, కరుణ, సేవాభావం, సామాజిక బాధ్యతకు ప్రతీక.ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ థీమ్ ద్వారా ఎక్కువ మందిని క్రమం తప్పకుండా స్వచ్ఛంద రక్తదాతలుగా మారాలని పిలుపునిస్తోంది. ఒక చిన్న దయ, ఒక చిన్న సేవ కూడా మరొకరి జీవితాన్ని కాపాడగలదు. మనం ఇచ్చే కొద్దిపాటి రక్తం ఎవరికో కొత్త జీవితం, కొత్త ఆశను అందిస్తుంది. అందుకే రక్తదానం మహాదానం అని పెద్దలు చెబుతారు. ఈ సందర్భంగా ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛంద రక్తదానం చేయాలని సంకల్పించి, ప్రాణాలను కాపాడే మహత్తర సేవలో భాగస్వామి కావాలి. మీ రక్తం -- ఎవరికో జీవితం, మీ దానం -- ఎవరికో ఆశ. రక్తదానం మహాదానం.




వ్యాసకర్త
**వేల్పుల మహేందర్**
**9912775834**

# పిల్లలకు మెరుగైన వసతులు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుపరిపాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా, కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపుమేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మన బడి--మన బాధ్యత, స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.కరీంనగర్ నగరంలోని 57వ, 49వ, 39వ, 55వ, 18వ డివిజన్‌లలోని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తరగతి గదులు, బెంచీలు, పాఠశాల ఆవరణలను శుభ్రం చేశారు. పాఠశాలల్లో సీసీ కెమెరాలను కూడా ప్రారంభించారు.గన్నేరువరం మండలంలో మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, గాంధీజీ కలలుగన్న స్వచ్ఛ భారత్‌ను మోదీ నిజం చేస్తున్నారని అన్నారు.గంగాధర మండలంలోని కురిక్యాల, బూరుగుపల్లి, ఘర్షకుర్తి, కొండాయపల్లి గ్రామాల్లో శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించారు.




హుస్నాబాద్ మహ్మదాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, సీనియర్ నాయకులు కలిసి పాఠశాలలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, పదో తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీతో పాటు పాఠశాలల అభివృద్ధికి బండి సంజయ్ కృషి చేస్తున్నారని గుర్తుచేశారు.ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచి, పిల్లలకు మెరుగైన వసతులు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు స్పష్టం చేశారు.



# ఆరోపణలు ఉనికికోసమే

**--వైసీపీపై టీడీపీ మండిపాటు**

**నందికొట్కూరు, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నందికొట్కూరు ఎమ్మెల్యేపై నిరాధారణ ఆరోపణలు చేయకుండా వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు లింగాల స్వాములు హెచ్చరించారు.శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, “అవినీతి గురించి నువ్వా నాకు నేర్పించేది? ప్రజల్లోకి వచ్చి మాట్లాడి రెండేళ్లు అయ్యింది. త్వరలోనే పశ్చాత్తాపం పడే రోజు వస్తుంది గుర్తుంచుకో దారా సుధీర్” అని వ్యాఖ్యానించారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నందికొట్కూరు నాశనం అయిందని, ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం “దొంగే దొంగ అన్నట్లు” ఉందని తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు. వైసీపీ నాయకుడు దారా సుధీర్ చేసిన విమర్శలు కేవలం ఉనికికోసమేనని వారు కొట్టిపారేశారు.ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ సురేంద్రనాథ్ రెడ్డి, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 17, 18 తేదీలలో ఎల్ఐఎఎఫ్ఐ-
# 1964 జనరల్ బాడీ సమావేశం

**హైదరాబాద్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య ఎల్ఐఎఎఫ్ఐ–1964 తమ జనరల్ బాడీ సమావేశాన్ని జూన్ 17, 18 తేదీలలో నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా 3000 మందికి పైగా సాధారణ మండలి సభ్యులు, జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర నాయకులు, ప్రతినిధులు పాల్గొని జీవిత బీమా ఏజెంట్లు, పాలసీదారులకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించనున్నారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎస్.బి. శ్రీనివాసచారి, అధ్యక్షుడు కౌటికె విఠల్, రాజ్యాంగ కమిటీ చైర్మన్ బి.ఎన్. చారి, స్వాగత కమిటీ చైర్మన్ సింగారపు శ్రీనివాస్, ప్రెస్ అండ్ పబ్లిసిటీ కమిటీ చైర్మన్ షేక్ షాజహాన్ సమావేశానికి హాజరయ్యారు. ఎల్ఐఎఎఫ్ఐ నాయకత్వం తెలిపిన ప్రకారం, వేగంగా మారుతున్న బీమా రంగం, ఏజెంట్లు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో ఈ సమావేశం



ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. బీమా రంగంలోని ప్రస్తుత పరిణామాలను సమీక్షించి, ఏజెన్సీ బలగాన్ని బలోపేతం చేయడం, పాలసీదారుల ప్రయోజనాలను పరిరక్షించడం కోసం వ్యూహాలు రూపొందించనున్నారు. అలాగే ఏజెంట్ల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి, బీమా సేవలలో డిజిటల్ రూపాంతరం, వినియోగదారుల సేవా ప్రమాణాల పెరుగుదల, దేశవ్యాప్తంగా బీమా వ్యాప్తి పెంపు వంటి అంశాలపై కూడా చర్చ జరగనుంది. సమాఖ్య గత కార్యకలాపాలపై నివేదికలు సమర్పించబడతాయి. భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన పలు తీర్మానాలు ఆమోదించబడే అవకాశం ఉంది. ఎల్ఐఎఎఫ్ఐ–1964 జీవిత బీమా ఏజెంట్ల ప్రయోజనాలను కాపాడడం, నైతిక బీమా విధానాలను ప్రోత్సహించడం, భారత బీమా రంగ అభివృద్ధికి తోడ్పడడం పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. సమావేశం ముగిసిన అనంతరం ఆమోదించిన తీర్మానాలపై సమగ్ర వివరాలను మీడియాకు అందజేయనున్నట్లు సమాఖ్య ప్రతినిధులు తెలిపారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనే
# లక్ష్యంగా కార్డన్ అండ్ సెర్చ్





**నందికొట్కూరు, జూన్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నంద్యాల జిల్లాను మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు నిరంతర చర్యలు కొనసాగిస్తున్నారు. ఆత్మకూరు డీఎస్పీ రామాంజనేయ పర్యవేక్షణలో, జూపాడుబంగ్లా మండలం తంగడంచ గ్రామంలో సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో విస్తృతమైన కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలోని అనుమానాస్పద గృహాలు, వాణిజ్య సంస్థల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల అనంతరం యువతను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ, “మాదకద్రవ్యాల దుర్వినియోగం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుని చట్టపరమైన ఇబ్బందుల్లో పడతారు” అని హెచ్చరించారు. గ్రామస్థులు సామూహికంగా మాదకద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేసి, హానికరమైన మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, పోలీసులకు సహకరిస్తామని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని గంభీరంగా తీర్మానించారు. ప్రస్తుతం తంగడంచ గ్రామం ప్రశాంతంగా ఉందని, నిరంతరం పోలీసుల నిశిత పర్యవేక్షణలో ఉంటుందని అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు కరీంనగర్‌లో మూడు పుస్తకాల ఆవిష్కరణ

### తేనియలు సాహితీ వేదిక ఆధ్వర్యంలో సభ

**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తేనియలు సాహితీ వేదిక ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటలకు ఫిలిమ్ భవన్లో మూడు పుస్తకాల ఆవిష్కరణ సభ జరగనుంది. ఈ సందర్భంగా విశ్వకర్మ శతకము (తిప్పారపు లక్ష్మీనర్సయాచార్యులు), ఆహా! పద్యం (జక్కని గంగాధర్), కృష్ణా! శతకము (గడ్డం కృష్ణారెడ్డి) పుస్తకాలను ఆవిష్కరించనున్నారు. కార్యక్రమానికి తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు డా. పల్లేరు వీరస్వామి అధ్యక్షత వహించనున్నారు. అదనపు కలెక్టర్ సి.హెచ్. మధు మోహన్, సమైక్య సాహితీ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. అనంతాచార్య విశిష్ట అతిథులుగా హాజరవుతున్నారు. తేనియలు సాహితీ వేదిక అధ్యక్షుడు విజయప్రసాద్ నలుమాసు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. మాచర్ల మల్లేశం, గుగ్గిళ్ళ నాగభూషణాచారి, శ్రీదాస్యం లక్ష్మయ్య పుస్తక సమీక్షలు చేయనున్నారు. సాహిత్య ప్రియులు, కవులు, రచయితలు ఈ సభలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

## నూతన ఎస్ఐ కి ఘన సన్మానం



**ఆమనగల్లు, జూన్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కోటేశ్వరరావు ని శనివారం పట్టణానికి చెందిన బీఆర్ఎస్వీ నాయకులు మీసాల వర్షిత్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. పట్టణంలో అందరు కలిసి మెలిసి ఉండాలని, శాంతిభద్రతలకు అందరు సహకరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు, ఆన్లైన్ సైబర్ మోసగాళ్ల వలలో పడకూడదని ఎవ్వరైనా అనుమాస్పదంగా కనిపిస్తే వస్తే మాకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఇంటి నిర్మాణానికి చేయూత




**ఆమనగల్లు, జూన్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డుకు చెందిన కాలే జంగయ్య, సప్పిడి రాములు, బైకని వెంకటయ్య, కానుగుల అంజయ్య ల ఇంటి నిర్మాణానికి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో చేయూతనందించారు. వారి ఇంటి నిర్మాణానికి సిమెంట్ బ్యాగులను శుక్రవారం కౌన్సిలర్ కాలే యశోదమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గంలో పేదలను ఆదుకోవడమే ఉప్పల వెంకటేష్ లక్ష్యమని తెలిపారు. గూడు లేని నిరుపేదలకు చెందిన ఇండ్ల నిర్మాణానికి ఆదుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలే విక్రమ్, రాంపూర్ సర్పంచ్ వట్టేల నిర్మల శ్రీశైలం, వరికుప్పల బాబు, శేఖర్, పాండు, కృష్ణయ్య, శ్రీను, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హలో నిరుద్యోగి ఛలో కొత్తపేట...




**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** అబ్దుల్లాపూర్ మెట్టు మండల కార్యదర్శి ఇ నర్సింహా మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్టు ప్రజాసంఘాలు కార్యాలయంలో ఈ నెల 16 న జరిగే యువ సమ్మేళనం వాల్ పోస్టర్ విడుదల చేశామని ఆయన అన్నారు కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు ఒకరి పై ఒకరు విమర్శ చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు అని ఆయన అన్నారు ఉద్యోగం, ఉపాధి పై ప్రభుత్వాలు మాట్లాడుతలేరని యువత నిరుద్యోగ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదురాకుంటున్నారని ఆయన అన్నారు యువత చైతన్యం కలిగేలా యువ సమ్మేళనం సభ ఏర్పాటు చేశామని ఆయన అన్నారు కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయకుంటే ఆందోళన చేపడతామని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు గుండె శివకుమార్, బాలరాజు , శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తహసిల్దార్ నిఖిలా రెడ్డి




**కరీంనగర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తాజాగా తహసిల్దార్‌గా పదోన్నతి పొందిన నిఖిలా రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమె ఇటీవల జరిగిన పదోన్నతుల్లో తహసిల్దార్‌గా ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా నిఖిలా రెడ్డిని అభినందిస్తూ, కొత్త బాధ్యతల్లో సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. నిఖిలా రెడ్డి పదోన్నతి సందర్భంగా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలవడం విశేషం.

## మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్



**గంగాధర, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో మాల సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. మాలల జనాభా 25--30 లక్షల పైగా ఉన్నప్పటికీ వర్గీకరణలో అన్యాయం జరిగిందని, దీనివల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని వారు పేర్కొన్నారు. మాలలకు సముచిత స్థానం కల్పించేందుకు వర్గీకరణలో సవరణలు చేసి, రిజర్వేషన్ శాతం 15% నుండి 25%కి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు ప్రాధాన్యత ఇస్తున్నందున మాలల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అత్యవసరమని అన్నారు. మాలల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రిజర్వేషన్ శాతం పెంచాలని సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు కీలకం - ఎస్సై వంశీకృష్ణ



**గంగాధర, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని వెంకంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పోలీస్ స్టేషన్ ఎస్సై వంశీకృష్ణ శనివారం ప్రారంభించారు. గ్రామ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ లక్ష్యంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పిట్టలపల్లి జంక్షన్ వద్ద 4 సీసీ కెమెరాలు, గ్రామంలోని ఇతర ప్రాంతాల్లో 3 సీసీ కెమెరాలు అమర్చారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ, సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు, అనుమానాస్పద కదలికలను గుర్తించడానికి, ప్రజల భద్రతను మెరుగుపరచడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన పంచాయతీ పాలకవర్గాన్ని ఎస్సై అభినందించారు. వెంకంపల్లి గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు కీలకమని అధికారులు పేర్కొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి



**తెలకపల్లి, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బొపెల్లి గ్రామానికి చెందిన మల్లేష్ చికిత్స కోసం నిమ్స్ హాస్పిటల్‌లో చేరగా, సీఎం సహాయ నిధి నుంచి రూ.2 లక్షల ఎల్ఓసి చెక్కును ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి అందజేశారు. ఈ సహాయానికి ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నిరంజన్, బాల గౌడ్, బుచ్చిరెడ్డితో పాటు గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# బాలశిక్ష

------------
నాడు( 5 సంవత్సరాలు నిండిన తర్వాత)
-అందమైన చిత్రాలు
ఆకర్షణీయమైన అక్షరాలు
సహజమైన పదాలు
సంతోషంతో పలికే పెదాలు
చిన్న చిన్న వాక్యాలు
చిట్టి పొట్టి ముత్యాలు
లిఅందుబాటులో
పూల బాటలో
సర్కారు బడి
మన ఊరు బడి
చల్లని తల్లి ఒడి
చదువులమ్మ గుడి
-మొక్కలతోపాటు
చక్కగా ఎదిగి పిల్లలు
చెట్ల నీడలో
సేద తీరే బాలలు
ఒత్తిడి లేని బోధన
ఆటపాటలతో సాధన
చిత్తముతో చేసే శోధన
సహజమైన సంవేదన
-మైదానం విశాలం
లక్షణాలు సుశీలం
మధురమైన కాలం
గడిచిన ఇంద్రజాలం
పసి మనసుల బృందావనం
వికసించే మనసుల నందనవనం
ఊరుబడి ఉద్యానవనం
-నేడు (మూడు సంవత్సరాలు నిండక ముందే... )
బాలశిక్ష స్థానంలో
LKG, UKG లు వచ్చి
కేజీల లెక్కన
తూకం వేయగలిగే
బాలల మనసుకు, వయసుకు
సరితూగని
బుక్కులు పుస్తకాలు
బరువెక్కిన మస్తకాలు
వర్క్ బుక్కులు
సన్నాయి నొక్కులు
-పేజీలు మందం
డబ్బులతో బంధం
డొనేషన్ల అనుబంధం
కమిషన్లు కరబంధం
-ఆట లేదు పాట లేదు
లేట్ అయితే సీటు రాదు
మనోవిజ్ఞాన మథనం లేదు
నైతిక విలువల కథనం లేదు
పసిడి లాంటి పసి బాలల
తనువు పై, మనసు పై
పుస్తకాల భారం పెట్టి
పాపం...

**బాలశిక్ష నేర్పిస్తున్నారో...**
**బాలలకు శిక్ష విధిస్తున్నారో...**

Ch. శ్రీనివాస్
ఉపాధ్యాయుడు
ZPHS కనుకుల
స్వగ్రామం :ఎలిగేడు

**( పసి మనసులపై భారం పెరుగుతుందన్న ఆవేదనతో రాసిన కవిత )**



## కొత్త విద్యా సంవత్సరం...
# కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు



**స్కూళ్ల** పునఃప్రారంభం కేవలం తరగతులు మొదలయ్యే సందర్భం మాత్రమే కాదు. అది విద్యార్థుల జీవితాల్లో కొత్త కలలకు, కొత్త ఆశయాలకు, కొత్త విజయాలకు నాంది పలికే శుభసమయం. ప్రతి విద్యా సంవత్సరం ఒక కొత్త అవకాశాన్ని తీసుకొస్తుంది. గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటూ, భవిష్యత్తును మరింత ప్రకాశవంతంగా తీర్చిదిద్దుకునేందుకు ఇదే సరైన సందర్భం. విద్యార్థులు విద్యను కేవలం మార్కులకే పరిమితం చేయకుండా జ్ఞానాన్ని సంపాదించే సాధనంగా భావించాలి. సమయపాలన, క్రమశిక్షణ, పట్టుదల విజయానికి పునాదులు. తరగతి గదిలో సందేహాలను నిర్మొహమాటంగా అడగడం, కొత్త విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తిని పెంపొందించుకోవడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుంది. అలాగే మొబైల్ ఫోన్లు, టెలివిజన్ వంటి వాటి వినియోగాన్ని పరిమితం చేసి, క్రీడలు, పుస్తక పఠనం, సృజనాత్మక కార్యక్రమాలకు సమయం కేటాయించాలి. ఆరోగ్యకరమైన ఆహారం, తగిన నిద్ర విద్యార్థుల ఏకాగ్రతను పెంచి విద్యాభ్యాసంలో మెరుగైన ఫలితాలను అందిస్తాయి. పిల్లల విజయాల్లో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం. మార్కుల ఒత్తిడిని పెంచకుండా, వారు నేర్చుకుంటున్న విషయాలపై ఆసక్తి చూపడం అవసరం. ఇతరులతో పోల్చడం కంటే వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ప్రతిరోజూ పిల్లలతో కొంత సమయం గడుపుతూ, పాఠశాలలో జరిగిన విషయాలను తెలుసుకోవడం, వారి భావాలను వినడం ద్వారా కుటుంబ బంధం మరింత బలపడుతుంది. అలాగే వారి ఆహారం, నిద్ర, చదువు అలవాట్లపై శ్రద్ధ చూపుతూ ఉపాధ్యాయులతో నిరంతరం సమన్వయం కొనసాగించాలి. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు. పాఠాలను కేవలం బోధించడమే కాకుండా, విద్యార్థుల్లో ఆలోచనాశక్తిని, సృజనాత్మకతను పెంపొందించేలా బోధన సాగాలి. ప్రతి విద్యార్థిలోని ప్రత్యేకతను గుర్తించి, వెనుకబడిన వారికి ప్రత్యేక ప్రోత్సాహం అందించడం అవసరం. స్నేహపూర్వక, ప్రేరణాత్మక తరగతి గది వాతావరణం విద్యార్థుల అభ్యాసాన్ని మరింత ఆనందదాయకంగా మారుస్తుంది. ఆధునిక సాంకేతికతను, నూతన బోధనా విధానాలను అందిపుచ్చుకుంటూ ఉపాధ్యాయులు కూడా నిరంతర అభ్యాసాన్ని కొనసాగించాలి. విద్య అనేది ఒక గమ్యం కాదు, నిరంతర ప్రయాణం. ఈ ప్రయాణంలో విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం కలిసొస్తే సమాజానికి ఉత్తమ పౌరులు సిద్ధమవుతారు. కొత్త విద్యా సంవత్సరం ప్రతి విద్యార్థికి జ్ఞానం, విజయం, ఆత్మవిశ్వాసం అందించి వారి జీవితాలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షిద్దాం.

**"చదువు కేవలం ఉద్యోగానికి మార్గం కాదు... జీవితాన్ని తీర్చిదిద్దే మహత్తర సాధనం."**

వ్యాసకర్త
**నీల రవీందర్ గుప్త**
**సామాజిక వేత్త**



## రైతు బడ్జెట్'లో పెద్దపీట వేయాలి

**- సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా**



**ఆమనగల్లు, జూన్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ లో రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న రైతులకు సంబంధించిన పథకాలలో ఆర్థికంగా పెద్దపీట వేసి అధికంగా బడ్జెట్ కేటాయించాలని డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. శనివారం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా నియమితులైన ఆసిఫ్ అలీని ఆమనగల్ సింగిల్ విండో చైర్మన్, డీసీసీబీ డైరక్టర్ గంప వెంకటేష్ గుప్తా ఘనంగా సన్మానించారు. కుబా మసీద్ ఇమామ్ జహీరుద్దీన్, ముస్లిం పెద్దల సమక్షంలో ఆసిఫ్ అలీని పూల దండలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ రైతులకు సంబంధించిన పథకాలకు పెద్ద పీఠ వేయాలని, రైతాంగానికి ఎక్కువ మొత్తంలో రుణాలు అందించే విధంగా నివేదికలను రూపొందించి ప్రభుత్వానికి అందజేయాలని, స్థానిక సంస్థల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని వెంకటేష్ గుప్తా కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అమృతం పాండు, అంజి, జగదీష్, సురేష్, శ్రీకాంత్, సాయి, మసీద్ కమిటీ నిర్వాహకులు అబ్దుల్ రవూఫ్, అహ్మద్ జానీ,జావిద్, జహంగీర్ బాబా, జహంగీర్ అలీ, ఇర్షాద్, గౌస్, వహబ్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో జయశంకర్ బడిబాట

**ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలపై అవగాహన**



**మేడ్చల్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య ఆధ్వర్యంలో జయశంకర్ బడిబాట కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని ఆయన తెలిపారు.ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు మాట్లాడుతూ విశాలమైన ప్లేగ్రౌండ్, సీసీ కెమెరాలు, మూత్రశాలలు వంటి సౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. సీఆర్పీ బూరుగు మల్లేశం పేద, మధ్యతరగతి కుటుంబాల కోసం ప్రభుత్వ బడులు నడుస్తున్నాయని, ప్రైవేట్ స్కూల్స్‌లో చేరికలతో తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీలు రాయల రమేష్, బేగరి మలేష్, కోఆర్డినేటర్ దేవనూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడి కోసం..
## ఏకమైన పూర్వ విద్యార్థులు..

**- ఆకుతోటపల్లిలో 50వసంతాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**




**ఆమనగల్లు, జూన్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మండల పరిధిలోని ఆకుతోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ వైభవం కోసం 50 వసంతాల పేరుతో పూర్వ విద్యార్థులంతా ఏకమయ్యారు. మౌలిక వసతుల కల్పన కోసం, ఉన్నతమైన విద్య కోసం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల పెంపుదలకు శనివారం సర్పంచ్ న్యాలపట్ల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 1976నుండి 2026వరకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆకుతోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యను అభ్యసించి, నేడు ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరూ ఏకమై శనివారము ఒక చోటుకు చేరారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సహకారంతో గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాల నిర్మించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు ఉన్నాయని, అనుభవమైన ఉపాధ్యాయ బృందం కలదని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని ఎంఈఓ పాండు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు చందు లాల్, నాయకులు రామచంద్రయ్య, ప్రమోద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వామికం

**- ఎంపీ మల్లు రవి**



**ఆమనగల్లు, జూన్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వామికమని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మండిపడ్డారు. శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ సమర్పిస్తే ఎన్నికల కమిషన్ తిరస్కరించేలా బీజేపీ నాయకులు కుట్రపన్నారని ఆరోపించారు. కేంద్రం ప్రభుత్వ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తోందని, మోదీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అధికారంలోకి వస్తామని పగటికలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మరో పది సంవత్సరాలపాటు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, సర్పంచ్ మండ్లి రాములు, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రవికాంత్ గౌడ్, మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, నాయకులు ఎంగలి ప్రసాద్, కాలే మల్లయ్య, ఖాదర్ ఖాద్రి, శ్రీరాములు, కృష్ణ నాయక్, అబ్దుల్ రహీం, శేఖర్ గౌడ్, రాఘవేందర్, వరకుప్పల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ల ఫోరం కడ్తాల్ మండల అధ్యక్షుడిగా లక్పతి నాయక్



**ఆమనగల్లు, జూన్ 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఉప సర్పంచుల ఫోరం కడ్తాల్ మండల అధ్యక్షుడిగా గానుగుమర్ల తండా ఉప సర్పంచ్ జర్పుల లక్పతి నాయక్, ఉపాధ్యక్షుడిగా చల్లంపల్లి ఉప సర్పంచ్ కిరణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బాలాజీ నగర్ తండా ఉప సర్పంచ్ రమేష్, జాయింట్ సెక్రటరీగా ముక్తమధారం ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా గోవిందపల్లి తండా ఉపసర్పంచ్ రతన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రావిచేడ్ ఉపసర్పంచ్ యాదయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కడ్తాల్ పట్టణ కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్లో ఉపసర్పంచులు ప్రత్యేక సమావేశమై శనివారం కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం లక్పతి నాయక్ మాట్లాడుతూ.. ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించి ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల ఉప సర్పంచ్లు హీరా నాయక్, యాదగిరి రెడ్డి, దేవేందర్, రామకృష్ణ, గోపాల్, బలవంత్ రెడ్డి మహేష్, సత్తయ్య, యశోద, పంతు, నరసింహ, లక్ష్మణ్ నాయక్, తులసి రామ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## పల్లె ప్రజలకు 104 అంబులెన్స్ సేవలు

**-తంగేడంచలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం**



**నందికొట్కూరు, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జూపాడుబంగ్లా మండల ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తంగేడంచ గ్రామంలో 104 సంచార వైద్య సేవలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. మండల హెల్త్ సూపర్వైజర్ విజయలక్ష్మి ప్రజలకు 104 అంబులెన్స్ సేవల ప్రయోజనాలను వివరించారు.ఆమె మాట్లాడుతూ, "గ్రామాల్లో మంచానికే పరిమితమైన వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్నవారికి 104 వాహనాలు వరంగా మారాయి. రక్తపోటు, మధుమేహం, ఈసీజీ వంటి పరీక్షలు, గర్భిణులకు బీపీ, హిమోగ్లోబిన్ పరీక్షలు ఉచితంగా చేస్తారు. కాల్షియం, ఐరన్ మాత్రలు కూడా అందిస్తారు" అని తెలిపారు.ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో విశాలమైన ప్లేగ్రౌండ్, సీసీ కెమెరాలు, మూత్రశాలలు వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఇంకా అడ్మిషన్లు కొనసాగుతున్నాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ వేల్పుల శ్వేత, ఆశా వర్కర్లు రాములమ్మ, శ్యామలమ్మ, 104 సిబ్బంది సి. శ్రీకాంత్ (డీఈవో), అంబులెన్స్ పైలట్ మధుసూదన్ హరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మోదీ 12 ఏళ్ల పరిపాలనపై నిర్మల్ జిల్లా ప్రతినిధుల సమ్మేళనం



**ఖానాపూర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** దేశాన్ని 12 ఏళ్ల సుదీర్ఘ పరిపాలనలో మచ్చలేని నాయకత్వంతో ముందుకు నడిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్ ం ా ద ; ో డ కొనియాడారు.శనివారం కడెం మండలంలోని కొండూకూరు ఎస్‌కే ఫంక్షన్ హాల్‌లో జరిగిన నిర్మల్ జిల్లా ప్రతినిధుల సమ్మేళనంలో వారు మాట్లాడుతూ, మోదీ ప్రజల విశ్వాసాన్ని అత్యధిక కాలం నిలబెట్టుకున్న ప్రధానిగా చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. అభివృద్ధి మాత్రమే కాకుండా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసిన నాయకుడు మోదీ అని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ఉగ్రవాదంపై ఉక్కుపాదం, అయోధ్యలో రామమందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో దేశ గతిని మార్చారని వారు గుర్తుచేశారు. 12 ఏళ్లలో ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రజాసేవలో నిమగ్నమైన ఆయన నిజమైన సేవకుడని అభివర్ణించారు. ప్రధాని మోదీ పాలనలో ఒక్క రూపాయి అవినీతి ఆరోపణ కూడా లేకపోవడం ఈ ప్రభుత్వ నిజాయితీకి నిదర్శనమని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, ఆకుల శ్రీనివాస్, రాజు యాదవ్, యాతాళం చిన్నరెడ్డి, రవీందర్ రెడ్డి, సత్యం చంద్రకాంత్, బుర్ర రమేష్, శారద, అంకం మహేందర్, ఎనగందుల నారాయణ, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.మోదీ 12 ఏళ్ల మచ్చలేని పరిపాలన దేశ ప్రజలకు గర్వకారణమని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

## ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో బిఎల్ఏ-2ల కీలక పాత్రపై సూచనలు



**ఖానాపూర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం కడెం మండలం కొండూకూరు గ్రామంలోని ఎస్కె ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టనున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్లు పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు.ప్రతి బూత్ పరిధిలోని ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని, నకిలీ ఓట్లు, ద్వంద్వ నమోదులు, మరణించిన వారి పేర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో బిఎల్ఏ-2లు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా అత్యంత ప్రాముఖ్యత కలిగినదని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలంటే ప్రతి బిఎల్ఏ-2 సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని రితేష్ రాథోడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా సంఘచాలక్ నూకల విజయ్ కుమార్, ఏబివిపి ఉపాధ్యక్షులు నారి వినోద్ కుమార్, బీజేపీ ప్రధాన కార్యదర్శి నల్లా రవీందర్ రెడ్డి, ఖానాపూర్ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఏ-2లు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్లో పారదర్శకత కోసం బీఎల్ఏ-2లు సమర్థవంతంగా పనిచేయాలని బీజేపీ నేతలు పిలుపునిచ్చారు.

# నేటి రాశి ఫలాలు





**మేషరాశి**

కొన్ని వ్యవహారాలలో ఎంత కష్టించినా ఫలితం కనిపించదు. భూవివాదాలు చికాకు కలిగిస్తాయి. వ్యాపారాలలో ఒడిదుడుకులు తప్పవు. ఆకస్మిక ప్రయాణాలు చెయ్యవలసి రావచ్చు. నూతన ఋణాలు చేస్తారు. ఉద్యోగాలలో నిరుత్సాహ వాతావరణం ఉంటుంది.సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. దుర్గామాత నామస్మరణ శుభకరం.

**వృషభరాశి**

ఆప్తుల నుండి శుభవార్తలు అందుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితులతో గృహమున ఆనందంగా గడుపుతారు. నూతన వ్యక్తుల పరిచయాలు లాభసాటిగా సాగుతాయి. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో పనిభారం తగ్గుతుంది. గ్రామ దేవత నామస్మరణ శుభకరం.

**మిధునరాశి**

ఆప్తుల నుంచి కీలక సమాచారం అందుతుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. చేపట్టిన పనుల్లో అప్రయత్న విజయం సాధిస్తారు. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగాలలో అధికారుల అనుగ్రహం కలుగుతుంది. ధనపరంగా అనుకూలత పెరుగుతుంది. పితృదేవుల నామ స్మరణ శుభకరం.

**కర్కాటకరాశి**

ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. పాత ఋణాలు తీర్చడానికి నూతన ఋణాలు చేస్తారు. దూరప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. చేపట్టిన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దైవదర్శనాలు చేసుకుంటారు. ఉద్యోగాలలో కొద్దిపాటి సమస్యలు తప్పవు. కులదేవత నామస్మరణ శుభకరం.

**సింహరాశి**

ప్రయాణాలలో ఆకస్మిక మార్పులు చేస్తారు. బంధు మిత్రులతో ఊహించని విభేదాలు కలుగుతాయి. చేపట్టిన పనుల్లో ప్రతిబంధకాలు తప్పవు. ఋణదాతల ఒత్తిడులు చికాకు కలిగిస్తాయి. స్వల్ప అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలు సాధారణంగా సాగుతాయి. ఇష్టమైన దేవి దేవతల నామస్మరణ శుభకరం

**కన్యరాశి**

ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారాలలో పురోగతి సాధిస్తారు. ఉద్యోగాలలో అంచనాలు అందుకుంటారు. ఇంటా బయట పరిస్థితులు అనుకూలిస్తాయి. కొత్త పనులు ప్రారంభానికి అవరోధాలు తొలగుతాయి. నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి. దైవ చింతన పెరుగుతుంది. ప్రత్యంగిరా దేవి నామస్మరణ శుభకరం.

**తులరాశి**

కుటుంబ సభ్యులతో దైవదర్శనాలు చేసుకుంటారు. స్థిరాస్తి క్రయ విక్రయలు లాభసాటిగా సాగుతాయి. వృత్తి ఉద్యోగాలలో శ్రమ ఫలిస్తుంది. సోదరుల నుంచి ఆకస్మిక ధనప్రాప్తి పొందుతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలు అభివృద్ధి బాటలో సాగుతాయి. శివనామ స్మరణ శుభకరం.

**వృశ్చికరాశి**

ఇంటా బయట బాధ్యతలు పెరుగుతాయి. కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు కలుగుతాయి. ఆర్థిక ఇబ్బందులు వలన మానసిక సమస్యలు కలుగుతాయి. కొన్ని పనులు శ్రమతో కానీ పూర్తికావు. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నవి. వ్యాపార,ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి. వినాయక నామస్మరణ శుభకరం.

**ధనస్సురాశి**

దూరపు బంధువులు నుండి అరుదైన ఆహ్వానలు ఆశ్చర్య పరుస్తాయి. వ్యాపారాలు మరింత లాభసాటిగా సాగుతాయి. ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. కుటుంబ సభ్యుల ప్రవర్తన చికాకు పరుస్తుంది. వృధా ప్రయాణాలు చేస్తారు. ఉద్యోగాలు అంతంత మాత్రంగా సాగుతాయి. హనుమాన్ నామస్మరణ శుభకరం.

**మకరరాశి**

విలువైన వస్తు వాహనాలు కొనుగోలు చేస్తారు. రాజకీయ వర్గం వారి నుండి అరుదైనా ఆహ్వానాలు అందుతాయి. చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. సన్నిహితుల నుంచి ధనలాభ సూచనలున్నవి. వ్యాపారాలు వృద్ధి చెందుతాయి. ఉద్యోగాలలో బాధ్యతల నుండి కొంత ఉపశమనం పొందుతారు. గురు నామస్మరణ శుభకరం.

**కుంభరాశి**

ఆర్థిక పరిస్థితి నిరాశాజనకంగా ఉంటుంది. చేపట్టిన పనుల్లో అవాంతరాలు కలుగుతాయి. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యయ ప్రయాసలతో కానీ పనులు పూర్తికావు. బంధువులు మీ మాటతో విభేదిస్తారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో స్వల్ప వివాదాలు తప్పవు. శనీశ్వరుని నామస్మరణ శుభకరం.

**మీనరాశి**

సంఘంలో పెద్దల నుండి ఊహించని ఆహ్వానాలు అందుతాయి. ఇంటా బయట పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో విశేషంగా గౌరవ మర్యాదలు పెరుగుతాయి. నూతన వ్యవహారాలు కార్యరూపం దాలుస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఉద్యోగాలలో ఆటుపోట్లు తొలగుతాయి. గృహ దేవత నామస్మరణ శుభకరం.

**(రాశి ఫలితాలు నిపుణుల సూచనలతో అనుసరించండి)**

**శ్రీ కాలభైరవ ఉపవాసకుడు**
**డక్క జంబులయ్య**
**9491163914**



## సమాచార హక్కు చట్టం
# ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం




ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు 2005లో అమలులోకి వచ్చిన సమాచార హక్కు చట్టం దేశ చరిత్రలో ఒక మైలురాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ఇది సామాన్య పౌరుడికి రాజ్యాంగబద్ధమైన అస్త్రంగా మారింది.ఈ చట్టం వల్ల వేలాది అవినీతి వ్యవహారాలు బయటపడ్డాయి. ప్రజాధనం దుర్వినియోగం, నకిలీ బిల్లులు, అక్రమ నియామకాలు, భూ కబ్జాలు, సంక్షేమ పథకాలలో అవకతవకలు ప్రజలకు తెలిసే అవకాశం ఏర్పడింది. అయితే, కాలక్రమేణా ఈ చట్టాన్ని కొందరు వ్యక్తిగత ప్రయోజనాల కోసం, రాజకీయ కక్షసాధింపుల కోసం వినియోగిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. సమాచారాన్ని సేకరించిన తర్వాత ప్రజల ముందుకు తీసుకురాకుండా అధికారులతో రాజీ పడటం, చీకటి ఒప్పందాలు కుదుర్చుకోవడం వంటి ఘటనలు అవినీతి నిర్మూలన లక్ష్యాన్ని దెబ్బతీస్తున్నాయి.రాజకీయ రంగంలో కూడా ఆర్టీఐని ఆయుధంగా ఉపయోగించి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నప్పటికీ, చివరకు ప్రజా ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ప్రధానమవుతున్నాయి. అయినప్పటికీ, ఈ చట్టం విఫలమైందని కాదు. ఇప్పటికీ వేలాది నిజాయితీ గల పౌరులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు, విద్యార్థులు దీన్ని సమాజ ప్రయోజనాల కోసం సమర్థవంతంగా వినియోగిస్తున్నారు. అందుకే అవసరమైంది చట్టాన్ని బలహీనపరచడం కాదు; లొసుగులను సరిదిద్దడం. ఆర్టీఐ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా చర్యలు తీసుకునే విధానాన్ని పటిష్టం చేయాలి. సమాచారాన్ని దుర్వినియోగం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించే వారిని ప్రోత్సహించాలి. సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం. ప్రజల పన్నుల డబ్బుతో నడిచే ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకున్న పర్యవేక్షణ హక్కుకు ఇది ప్రతీక. ఈ ఆయుధం బలహీనపడితే ప్రజాస్వామ్యానికి నష్టం జరుగుతుంది. కాబట్టి ప్రతి పౌరుడు వ్యక్తిగత లాభాల కోసం కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం ఆర్టీఐని వినియోగించాలి.సమాచార హక్కు చట్టం బలంగా ఉంటేనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది.

**వ్యాసకర్త**
**దేవులపల్లి భూపతి**
**9642228313**



# నీలగిరి-సాహితీ సంగమం -9

## శీర్షిక : రైతు ఆవేదన

ఆవేదన అంతా రైతు చెంతకే
కన్నీరు అంతా రైతు కంటికే
వర్షాలు లేకుంటే ఒక్క ఆవేదన
వర్షాలు ఎక్కువైతే ఒక్క ఆందోళన
పంట దిగుబడి కోసం ఆరాటం
పంట అమ్మడం కోసం పోరాటం
మందు మసాలాల రేట్లు పెరిగే
కొనకుంటే పొలాల్లో బీడు పెరిగే
దేశం ఎంత ముందుకు పోయినా
 కొత్త రాజ్యాలు ఎన్ని ఏర్పడినా
రైతు బాధలు తగ్గలేదు
గిట్టుబాటు ధరలు పెరగలేదు

**పేరు : వి.అశోక్**
**మంథన్ గోడ్, నారాయణ పేట**

## శీర్షిక: సాహిత్యమే రక్ష

పద్యము: సీసము:

విడువకుమా మన విజ్ఞాన నిధులను
లభ్యమవి మన భరత భువి గద!
స్వస్థతకైనను వర్తనమున కైన
సంఘము కొఱకు యీ జగతి నేలు
ప్రకృతిని గాచెడి పద్ధతులను గూడ
సులభము నేర్పి కాసులను వొందు
కొలువును భగవతి కొంగును చేరుట
గూడ వచించెను! నాడె గాద

పూర్వయుగముల నాడె! నపూర్వము మన
మునులు వేద కోవిదులును! యనునయముగ
వాని వీడనేల మనము వాడి పోయి
కలత పడుటదేల యికపై కాలవలదె.

**ఇరువంటి నాగ దుర్గా మాధురీ దేవి (నాగిని)**
**భాగ్యనగరము**

## శీర్షిక:-
## -: ఆదర్శమూర్తి అబ్దుల్ కలామ్ :-

కలలు కనుమనె మన కలామబ్దులు
పగటికలలు కనుట భ్రాంతి యగును
కలలు కనుచు మనము కష్టపడినచాలు
సఫలమగును గాదె సదృశముగను.

ఆశ పెట్టుకొనుచు నాత్మ విశ్వాసమ్న్మ
గోరునట్లు పనికి కూర్మిపెంచు
నమ్మకమ్ము నీకు నావయై నిలుచుచూ
దిశను దశను చూపు దిగ్విజయము.

అతడు సాహసతడు శాస్త్రవేత్త యవగా
అంతరిక్షమెక్కెనతని ఖ్యాతి
దేశ రాష్ట్రపతిగ దేశసేవలొనర్చె
మార్గదర్శి మనకు మాన్యుడితడు.

తాను నమ్ము విద్యితరులకందించుచ్నుc
దనువు విడుచువరకు దానమొసగె
విశ్వమందితండు విఖ్యాతుడయ్యెను
భరత జనుల పుణ్య భాగ్యఫలము.

**కశోర్ఝుల నాగేశ్వర్ శర్మ,**
**ధర్మపురి.**

## మార్గదర్శి

అలసిన మనసుకు
ఆలంబన నిచ్చేదెవరో
సరిగమల కొయ్యకు
తీగలు మొలిచే దెపుడో
నిలిచి పోయిన నీరు
పోటెత్తి పారేదెన్నడో

దేశద్రిమ్మరి తుదకు
తలను వాల్చే తావు ఎక్కడో
కూడుగుడ్డ లేనివాడికి
కలల రాపిడెందుకో
వచ్చిపోయే తావు ఒక్కటైతే
వాన్నిపట్టిలాగి దారిచూపుటెందుకో.

**-- వేమూరి హనుమంతరావు**

## శీర్షిక: స్వప్న ప్రకరణము

ఆ వె
పగటి కలల మనసు పయనంబు చేయును
సర్వ మెరుక గల్గి స్వప్న స్థితిని
నరుడు చూడ లేడు నలుదిశ లందున
ఎరుక పరుచి నపుడె తెలియ గలడు.

ఆ వె
మానవునకు నున్న మానసావస్థలు
నాల్గు విధము లయ్యు పరగు చుండ
నిద్ర యనెడవస్థ నిలయమౌ కలలకు
అసలు సిసలు కలలు యపుడె కలుగు

ఆ వె
గాఢ నిద్ర యందు కలలేవి యుండవు
మృతుని వలెనె యుండు హృదయ ముండి
నిదురలేచుచుండు  నిద్ర తీరి నపుడు
మృతుని తీరు విడచు పృథివి పైన

**రచన: సత్యనారాయణ బొలిశెట్టి, హైదరాబాద్**

## శీర్షిక: వైద్యము.

మంజరీ ద్విపద:
వైద్యమే మారెను వ్యాపారముగను,
వైద్య నారాయణ వ్యాధులు మాపు,
మనెడి రోజులు పోయె మహినందు నేడు,
పడిశము వచ్చిన పదివేలు వదులు,
తలనొప్పి కైనను తరుగు నాస్తులును,
ఎక్సరేలనుచును, ఎమ్మారు లనుచు,
కోత (operation) తప్పదనుచు కొల్ల
గొట్టుదురు,
మందు మాకులకేను మాన్యము లమ్మి,
చిందర వందర జీవన మవగ,
దిక్కుతోచక వారు దిగులు చెందుచును,
బ్రతుకు తెరువు లేక భారము గాను,
బ్రతుకల నీడ్చుచు ప్రజలు జీవించె
వైద్యమే మారెను వ్యాపారముగను,
వేణుగోపాల! శ్రీ బృందావిహారి!

**వసుమతీ జగన్నాథం.**
**హైదరాబాద్.**

## సీసం:

రాముడు భీముడు రణరంగ శూరులు
ఉద్భవించినయట్టి యుర్విమనది!
నారద తుంబుర నాదవినోదాల
ఓలలాడినయట్టి పుణ్య భూమి!
మౌర్యరాజులయొక్క శౌర్యప్రతాపాల
పులకరించినయట్టి పుడమిమనది!
బౌద్ధము జైనము పల్లవించినయట్టి
పుణ్యభూమి మనది పుడమిలోన!

ఆ. వె:
ప్రశ్న లడుగు వాని తృష్ణ తీర్చు నటుల
కృష్ణ గీత చెప్పె కృపను చూపి!
విశ్వ మంత జూడ వెలుగు రేఖలు నింపె
వేల ఏండ్ల నాడె వేద భూమి!!

**డా. యర్ర హరికిషన్ (ఎర్రన),**
**తుంగతుర్తి,**

## దుప్పటి

కం. ముసుగులువేయగశిశిరము
మసిబూసినకరణి నిండు మబ్బులు భువిలో
అసిధారావ్రతమౌగద
విసిగించెడిచలియెభువికి వేగమువచ్చున్.

కం.
చలిచలి యనివణకుదురట
పలుమరుదుప్పటినికప్పి పడకను విడువన్
విలపింతురుగద జనులే
చలనము లికతప్ప దనుచు ,సాగుచునుందున్.

కం.
ముసుగేసినచలితాకిడి పసదింపుచువేడినొసగు ,పటుదుప్పటియే
నసయే దుప్పటి లోపల
వెసనిద్దురలేచుటన్న ,వేదనకాదా.

కం.
టోపీ యెండకురక్షణ
తాపీగావానలోన ,ధర్మముగొడుగే
చూపించునుకారుణ్యము
కోపింపకదుప్పటొకటి ,గొణిగెడిచలిలో.

**అవధానిని.డా.గాయత్రీదేవి**

## తరువులు

ఆ.వె.

మనిషి శ్వాస పీల్చి మనుగడ నందగ
సాయ పడును చెట్లు చక్క గాను
పచ్చ దనము మనకు పంచి పెట్టు తరుల
నరులు జాలి లేక నరుకు చుండే

ఆ.వె.

తాప మెంతో పెరుగు తరువులు కూల్చిన
పెంచ వలయు చెట్లువిరివి గాను
రక్ష జీవుల కిడు ప్రాణ వాయువు పంచి
పాదపములు బెట్టు ప్రాణ భిక్ష...

ఆ.వె.

చెట్లు పెంచి నంత చేకూర్చు మేలును
వర్షములు కురియగ పాటు పడుచు
వండు కొనగ తరులు వంట చెఱకు నిడి
నీడ నొసగు చుండు నిరత మెపుడు

**మరింగంటి శ్రీనివాస్**
**హైదరాబాద్**

## శీర్షిక: రక్త దానము
### ప్రక్రియ: పద్యములు (తే.గీ. )

జీవులందున ధారగ జీవమౌచు
రక్తము ప్రవహించు ననవరతము, చేత
నత్వమును జూపు గుర్తుగ, నరుల కందు
రక్త దాన మొసగు శక్తి లభ్యమగుచు.

అరుదు మానవునిగ జన్మ గరిమ గలిగి
జీవరాశు లన్నిటిలోన, సేవ జేయ
పరుల వెతలను పోగొట్టు భాగ్య మంది,
పుణ్య పథిని మోక్షమునకు పూరకముగ.

వైద్య విధులను రక్త లోపము పెరుగగ
రోగుల పరిస్థితి విషమ రూపు దాల్చు,
రక్త దానము భవ్యమౌ రక్షణముగ,
పూనుకొని సంచయమ్నుc జేయ వృష్టి కలుగు.

**వేగరాజు సాయి వర ప్రసాద్, హైదరాబాదు**

## కం!!

కాకికి పిండమ్ములు పస
కోకిలకున్ కూతయె పస కోరలు ఫణికిన్!
తోక పస వృశ్చికమునకు
కేకికి పస పింఛమదియె కెరలును కృష్ణా!!

వేణువునకు రంధ్రమ్ములు
వీణకు తంత్రులు సఖునకు ప్రేయసి నవ్వుల్
నాణెమునకు చిత్రమ్ములు
ప్రాణానికి యుదజని పస వరుసగ కృష్ణా!!.

మగవారికి మీసము పస
మగువలకున్ బిగువులు  పస మఠము యతులకున్
ఖగములకు పక్షములు పస
గగనానికి మబ్బులు పస గదరా కృష్ణా!!

**గడ్డం కృష్ణారెడ్డి.రేపాల సూర్యాపేట!!**

## తెలుగు భాష

తే.గీ.
అమ్మయొడి లోన నేర్చిన కమ్మనైన
గుమ్మపాల తెలుగుభాష గొప్పభాష
తేనెలొల్కెడి  తీయని తెలుగుభాష
సాటిలేని ప్రక్రియలున్న మేటిభాష

తే.గీ.
అందమైన పూదోట లో పొందికైన
కొమ్మలకుపూచె భాషలో కుసుమములయి
పద్య,గద్య నాటకములై పలువిధముల
కావ్య మవధానములు రీతి  గనగ మహిని.

తే.గీ.
భాషలందున  లెస్సగా వరలుచుండు
మాతృభాషను కీర్తింప మాటలేవి
గొప్పభాషగు తెలుగును కూర్మితోడ
ఆదరించుము నిరతము సాదరముగ

**మాతా గంగాభవాని శాంకరీ దేవి,**
**చెన్నై.**

## ఆదర్శమూర్తి అబ్దుల్ కలామ్
### ప్రక్రియ:- పద్యరచన

కలలు కనుమనె మన కలామబ్దులు
పగటికలలు కనుట భ్రాంతి యగును
కలలు కనుచు మనము కష్టపడినచాలు
సఫలమగును గాదె సదృశముగను.

ఆశ పెట్టుకొనుచు నాత్మ విశ్వాసమ్న
గోరునట్లు పనికి కూర్మిపెంచు
నమ్మకమ్ము నీకు నావయై నిలుచుచూ
దిశను దశను చూపు దిగ్విజయము.

అతడు సాహసతడు శాస్త్రవేత్త యవగా
అంతరిక్షమెక్కెనతని ఖ్యాతి
దేశ రాష్ట్రపతిగ దేశసేవలొనర్చె
మార్గదర్శి మనకు మాన్యుడితడు.

తాను నమ్ము విద్యితరులకందించుచ్నుc
దనువు విడుచువరకు దానమొసగె
విశ్వమందితండు విఖ్యాతుడయ్యెను
భరత జనుల పుణ్య భాగ్యఫలము.

**కశోర్ఝుల నాగేశ్వర్ శర్మ,**
**ధర్మపురి.**

## అనుబంధం

..................
 ఇద్దరి మనుషుల కలయిక కాదు,
రెండు మనసుల కలబోత బంధం!
ఎన్నటికీ చెరిగిపోని అభిమానం,
గుండెల్లో నిలిచే చెరగని జ్ఞాపకం !

?రక్తంతో రాసిన పత్రం కాదు ఇది,
మనసులను ముడివేసే అదృశ్య దారం!
ఎక్కడ తెగిపోతుందన్న ఆరాటమే,
ఈ బంధాన్ని కలిపి ఉంచే ఆయుధం !

?ఆంక్షల సంకెళ్లు ఇక్కడ ఉండవు,
నిరూపించుకునే వివరణలు అవసరమే లేదు!
ఒకరినొకరు అర్థం చేసుకునే మనసే,
ఈ బంధాన్ని కొనసాగించే ఇందనం !

?ఆత్మీయత లేని నరుడి జీవితం,
గమ్యం తెలియని  ప్రయాణం!
ప్రేమానుబంధాలు తోడున్న జీవితం,
ఎల్లలు దాటి ఎగిరే గాలిపటం!

**గాధం అరుణ్ కుమార్,**
**బి. టెక్, సెకండ్ ఇయర్,**
**వరంగల్.**